VISALAANDHRA VIJAYAWADA Phone No. 576

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టరు నెం 193

700475

విశాలాంధ్ర

నంపుటి 8] విజయవాడ • జూన్ 8 1959 • సోమవారం [నంచిక 59

ఇంజనీరింగు చదువులు

గవర్నమెంటు యస్ యల్ సి లేక మెట్రిక్యులేషను వ్యాసంలో లభించిన శ్రీ పురుష విద్యార్థులకు ఎంబి ఎల్ ఎలక్ట్రికల్ & మెకానికల్ ఇంజనీరింగు గ్రూపులలో గవర్నమెంటు లోయరు, హయ్యరు గ్రేడు టెక్నికల్ పరీక్షలకు రేడియో సర్వీసింగులో సి & గిల్డు పరీక్షలకు శిక్షణ ఇవ్వబడును ఒక రూపాయి ఎంపి, ప్రోస్పెక్టసు అప్లికేషను ఫారములు తెప్పించుకొనవచ్చును కాలేజి ప్రారంభము 27-6 59

ది మార్క్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

గాంధీనగరం - నాగేశ్వరరావురోడ్డు, విజయవాడ 2

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి

తయారు చేయువారు

Research Chemical Laboratories,

Madras-4, Bangalore-3, New Delhi-1

కేరళలో ప్రతిపక్షాలరాజకీయనిస్పృహయే 'అసంతృప్తి'కికారణం

అంతేకాని ప్రభుత్వంపట్ల ప్రజల నిరాదరణమాత్రం కాదని శ్రీ నంబూద్రిపాద్ స్పష్టీకరణ

సంక్షోభాన్ని సృష్టించే వైఖరి విడనాడ వలసిందిగా కాంగ్రెసు వాదులకు నెహ్రూ సలహా యివ్వాలని విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 6

కేరళ రాష్ట్రంలో సంక్షోభాన్ని సృష్టించే వైఖరిని విడనాడ వలసిందిగా కాంగ్రెసు వాదులకు ప్రధాని నెహ్రూ సలహా ఇవ్వాలని, కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. 'రాజకీయ నిస్పృహ'కు లోనైన ప్రతిపక్షపార్టీలు ప్రారంభించిన ఉద్యమాన్ని ప్రజల అసంతృప్తికి చిహ్నంగా నెహ్రూ చిత్రించటం పూర్తిగా అనుచితమనికూడా విమర్శించారు.

పశ్చిమబెంగాల్ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది పశ్చిమ బెంగాల్ శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు సభకు అధ్యక్షత వహించారు

రాష్ట్రంలో అల్లరి రెచ్చగొట్టే నీతి విధానాన్ని మార్చుకొని, పశ్చిమ జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టులతో పోరాడటానికి తమ శక్తియుక్తులన్నిటినీ కూడదీసుకోవలసిందిగా కేరళలోని కాంగ్రెసువాదులకు సలహా ఇవ్వాలని ఆయన ప్రధాని నెహ్రూకు, యితర కాంగ్రెసు నాయకులకు విజ్ఞప్తి చేశారు

1962 లో జరిగే జనరల్ ఎన్నికలదాకా కూడ నిరీక్షించుండటానికి కాంగ్రెస్‌వాదులు, తదితరులు సిద్ధంగా లేక కేరళ మంత్రివర్గం వివిధ చట్టాల ద్వారాగాను, ఉత్తర్వుల ద్వారాగాను తీసుకొంటున్న చర్యల ఫలితం ఎలా వుంటుందో వారికి తెలియడమే అందుకు కారణమన్నారు

కేరళలో నేడొక 'ప్రజా వెల్లువ' ఏర్పడిందంటూ ప్రధాని నెహ్రూ నేడు కోయంబత్తూరులో చేసిన ప్రకటనను శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావించి ఇలా అన్నారు

గత రెండున్నర సంవత్సరాలలో కేరళ ప్రభుత్వం ప్రజలకు ఎంతో సేవ చేసింది మిగిలిన రెండున్నర సంవత్సరాల్లోను ఇంకా చేయవలసినది వీటన్నిటి వలన రాబోయే జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్, పి ఎస్ పి, ఆర్ ఎస్ పి, ముస్లింలీగులన్నీ కలిసి కూడా, కమ్యూనిస్టుపార్టీ విజయాన్ని నిరోధించలేని పరిస్థితి ఏర్పడుతుంది అప్పుడు కేరళలో నిజమైన ప్రజాస్వామ్యం నెలకొల్పుతున్న కాంగ్రెసుకు సంబంధించి సంతరవరకూ, కేరళ శాశ్వతంగా వారి చేయిజారిపోయినట్లే ఎంచవచ్చు అని నంబూద్రిపాద్ అన్నారు

ఈ పరిణామాన్ని అరికట్టడానికిగాను వారు ప్రత్యక్షచర్యకు తలబడ్డారు అలాగని రెచ్చగొట్టారు శాంతి భద్రతల పేరిటా కేంద్రం జోక్యం కల్పించుకోవాలని వారి ఉద్దేశం దేశంలో ప్రజాస్వామిక భావాలు కలవారితో డ్వాటుతో కేరళ ప్రజలు తమపన్నాగాన్ని ఓడించగలరు

కేరళలో 'వెల్లురు' అనేది ఏదైనా వుంటే, అదిప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు స్వార్థపరుల 'కల్లురు' అని జాగ్రత్తగా గుర్తించగలం ఆలాంటి శక్తులు కైకబలోపేతంగా కనపడుతున్నప్పటికీ లోపల బలహీనంగా వున్నాయి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకమైన విభిన్నపార్టీల ఉమ్మడి ఆశయం ఏదైనా వుందీ అంటే, అది ప్రభుత్వాన్ని దింపివేయడమే ఈరెండున్నర సంవత్సరాలలోను వారు మా మంత్రివర్గానికి వ్యతిరేకంగా విశ్వాసరాహిత్య తీర్మానం తీసుకరాకపోవడం చిత్రమైన విషయం ఇటీవల ప్రతిపక్షపార్టీల కార్యకలాపాలను చూస్తే అవిదాన్నిటికీ తెగించిపోరాడుతున్నట్లు వున్నాయి కాని వారి ప్రయత్నాలను ప్రజాస్వామికశక్తులు ఓడించగలవు

పంచవర్ష ప్రణాళికకు సహకరించవలసిందిగా ప్రధాని నెహ్రూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు కాని కేరళలోని కాంగ్రెసు వారు మా ప్రభుత్వంతో సహకరించకుండా నిరాకరణ చేస్తామని, పన్నులు ఇవ్వకుండా నిలుపుదల చేయమని అంటున్నారు తీర్మాన కమిటీలకు ఎక్కడా భారీ ప్రభుత్వ ధోరణి అక్కరలేదు అని అంటున్నారు

ప్రణాళికఅమలుకు ఎక్కువహానిని జరుగుతుంది ఇది విచారకరమైన విషయమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

కేరళలో కాంగ్రెసు, ఆర్ ఎస్ పి, ముస్లింలీగ్, పి ఎస్ పి పార్టీలు గత ఎన్నికలలో ఓటమిపొందాయి కాని ఆ అవమానాన్ని వారు గౌరవించలేకపోతున్నారు ఫలితంగా వారు రాజకీయంగా 'నిరుత్సాహం'లో మునిగిపోయి ఈ ఉద్యమాన్ని తలపెట్టారు దీనిని ప్రజల అసంతృప్తిగా చిత్రించవచ్చునా అని నంబూద్రిపాద్ ప్రశ్నించారు ప్రజాతంత్ర విరుద్ధ మార్గాలను విడనాడవలసిందని, కాంగ్రెసు వాదులను శ్రీ నంబూద్రిపాద్ కోరారు

కేరళలో కాంగ్రెసువాదు లనుపరిస్తూన్న ఎత్తుగడలే ఇతర రాష్ట్రాల్లో కమ్యూనిస్టులు, ఇతర ప్రతిపక్షాలవారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పేరుతో అవలంబించాలని శ్రీ నెహ్రూ కోరుతున్నారా అని ప్రశ్నిస్తూ నంబూద్రిపాద్ తన ప్రసంగం ముగించారు

బహిరంగసభలో ఈ విధంగా తీర్మానించారు

కేరళలో రాజ్యాంగచట్టం ప్రకారం ప్రజాభిమతంతో పాలిస్తూన్న కమ్యూనిస్టు ప్రభుత్వంపైన సాగిస్తున్న ఈ ప్రజాతంత్ర విరుద్ధ దౌష్ట్యయుత ఉద్యమాన్ని ఈ సభ బహిరంగపరిచి ఖండిస్తున్నారు

రాజకీయ భేదాభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వానికి, అభివృద్ధి భావాలుగల ప్రజలంతా తమ సానుభూతినీ, అండదండలనూ అందచేయాలని కోరారు కమ్యూనిస్టు ప్రభుత్వం విద్య, ప్రజాస్వామ్యం, అభివృద్ధినీ సాధించే లక్ష్యంతో తీసుకుంటూన్న చర్యలను బలపరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు

'ఎట్టి పరిస్థితినైనా అదుపులో పెట్టగలం'

కలకత్తా పత్రికా గోష్ఠిలో శ్రీ నంబూద్రిపాద్ వివరణ

కలకత్తా, జూన్ 6

శాంతి భద్రతలను భగ్నంచేసే ఉద్యమానికి కేంద్ర ప్రధాని తన ఆశీర్వచనాలను యిస్తారని తాను భావించటం లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు

కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ ప్రధాని నెహ్రూను కలుసుకొని మాట్లాడినప్పుడు తమ సహకారాన్ని ఆయన ఆశించేమన్నారనీ కేరళలో శాంతియుత ఉద్యమాన్ని సాగించడానికి నెహ్రూ అంగీకరించారని ఒక ప్రకటనచేశారు ఈప్రకటనను శ్రీ నంబూద్రిపాద్ ప్రస్తావించి వైవిధ్యంగా అన్నారు

ప్రధాని నెహ్రూతో తాను జరిపిన సంభాషణలను బట్టి కేరళ కాంగ్రెసు నాయకులు ఏమిచేసినా శ్రీ నెహ్రూ ఆమోదిస్తారని తాను భావించడం లేదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

స్థానిక కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో చాలకుంది పత్రికా విలేఖరులు హాజరైన గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ, కేరళలో అవాంతర పరిస్థితి ఏర్పడిందనడం వాస్తవం కాదన్నారు పోతే అక్కడ కొంచెం అపార్థం స్థితి ఏర్పడినమాట వాస్తవమేనన్నారు కేరళలో ప్రారంభించబడ్డ ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమం ఫలితంగా ఏర్పడే పరిణామాలను అదుపులో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సన్నద్ధమై ఉందని అన్నారు కేరళ ప్రభుత్వం ధృఢమైన విశ్వాసంతోను, సన్నద్ధతతోను అక్కడి పరిస్థితులను ఎదుర్కొగలదని భావించుకున్నట్లు ఆయన తెలియజేశారు కేరళ ప్రజలపైన, యావద్భారత ప్రజలపైనగల నమ్మకం ఫలితంగానే తమకీ వైఖరి జనించిందని నంబూద్రిపాద్ అన్నారు

ప్రత్యేక పోలీసు దళాలను నిర్మించుతున్నందుకు కేంద్రప్రభుత్వం ఆమోదిస్తున్నదా? అని అడిగిన ప్రశ్నకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానంయిస్తూ, కేంద్రం యిష్టాయిష్టాలతో దీనికి నిమిత్తం లేదనీ, రాష్ట్రప్రభుత్వానికి అటువంటి అధికారం ఉందనీ అన్నారు

కేరళ ప్రతిపక్షాలు జూన్ 12 వ తేదీన జరుపనున్న 'విముక్తి' దినంగురించి సమాధానం చెబుతూ శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు

స్కూళ్ళ మూసివేత ఉద్యమంతో తమకు సంబంధంలేదనీ, తమ స్వతంత్రంగా వారుద్యమాన్ని లేవదీస్తున్నామనీ చెప్పాలనేదు వారిలా చేస్తున్నారు కాని వాస్తవానికి స్కూళ్ళ మూసివేత ఉద్యమాన్ని బలపరచడానికే వారి ఉద్యమాన్ని లేవదీస్తున్నారు కేరళలో స్కూళ్ళ మూసివేత ఉద్యమంపట్ల గానాటికి వ్యతిరేకత హెచ్చుతోంది ఎంతమాత్రం ప్రమత్తత వద్దని ఈ ఉద్యమ నాయకులు తమ అనుచరులకు చెప్పకలసి వస్తోంది స్కూళ్ళ మూసివేత ఉద్యమాన్ని కేవలం కేరళ లిట్కులకు, నాయర్ సంఘానికి వదలిపెడితే, ఆ ఉద్యమం శాస్త్రదిగజారిపోతుందేమోనని ఈ నాయకుల అనుమానం అందుచేత వారి "రాజకీయ ఉద్యమాన్ని"

(మిగతా 4వ పేజీలో

నెహ్రూకు కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుల నివేదిక

తిరువనంతపురం, జూన్ 6

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రతిపక్షాలు రహస్య పథకాన్ని సిద్ధపరిచిన సమయంలో కాంగ్రెసు ఆరోపణపత్రం ఉద్యమాన్ని ప్రారంభిస్తోందనీ, 'ఈ ఆరోపణపత్రం' ఉద్యమదుయోక్కని కుయిన ఉద్దేశాన్ని అర్థం చేసుకోవడం ఏమంతకష్టంకాదనీ కేరళ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు 18 మంది శ్రీ ఎ కె గోపాలన్ నాయకత్వాన భారత ప్రధాని నెహ్రూకు నిన్న సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు

కమ్యూనిస్టుపార్టీ ఆ విజ్ఞాపన పత్రాన్ని నేడు విడుదల చేసింది అందులో ఇంకా ఈ విధంగా ఉంది

దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీయే, నీతినియమాలు లేకుండా, ప్రజాతంత్ర విరుద్ధంగా ప్రవర్తిస్తే, ప్రజాతంత్ర సంస్థల భవిష్యత్తుకూ, మనుగడకూ రాజ్యాంగానికే ముప్పు వాటిల్లుతుంది

కాంగ్రెసు అధికారంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో కమ్యూనిస్టుపార్టీ ప్రతిపక్షంగా ఉంది కేంద్రంలో కూడ మేము ప్రజాతంత్ర త్రిగుణంగా వ్యవహరిస్తున్నాం కేరళలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలనే కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ ఇతర ప్రతిపక్ష పార్టీ లనుసరిస్తే మన దేశ భవిష్యత్తు ఏవిధంగా ఉంటుంది? అది మన ప్రజాస్వామ్యాభివృద్ధికి తోడ్పడుతుందా? ప్రపంచంలో, అభివృద్ధి పొందుతూన్న ప్రముఖ దేశంగా మన దేశ గౌరవాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందా?

ఈ వాస్తవవిషయాలను ఆలోచించమనీ, తీవ్రపరిణామాలను అరికట్టేందుకు సమయోచిత బాధ్యతత్వం వహించవలసిందిగా మిమ్మలను కోరుతున్నాం" అని వారు తమ నివేదికలో పేర్కొన్నారు

కేరళ పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉన్నదని, ఎప్పుడో ఒక్కసారిగా బ్రద్దలవుతుందనికూడా వారు తెలియజేశారు

ఇటలీ, గ్రీసు దేశాలకు కృశ్చేవ్ హెచ్చరిక

అవసరమైతే తూర్పుయూరప్ దేశాలలో సోవియట్ రాకెట్ స్థావరాల నేర్పరుస్తుందని ప్రకటన

మాస్కో, జూన్ 6

బాల్కన్ ప్రాంతాన్ని అణ్వస్త్రరహిత మండలంగా చేయాలని తాను చేసిన ప్రతిపాదనను, గ్రీసు, ఇటలీ దేశాలు నిరాకరిస్తే, వాటి చర్యల నెదుర్కొనేందుకు, తూర్పు యూరపు రాజ్యాల్లో సోవియట్ యూనియన్ కూడా రాకెట్టు స్థావరాలు నేర్పరుస్తుందని, సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఆ దేశాలను హెచ్చరించారు.

ఆల్బేనియా, హంగరీలలో పన్నెండు రోజుల పర్యటనను ముగించుకుని కృశ్చేవ్ మాస్కో తిరిగి వచ్చారు. ఆయన మాస్కోలో బహిరంగసభలో నేడు మాట్లాడుతూ, ఇంకా ఈ విధంగా అన్నారు

సోవియట్ యూనియన్ ప్రతిపాదనలను గ్రీసు, ఇటలీ దేశాలు గనుక అంగీకరించకుండా పోయినట్లయితే, పోలిష్ యూనియన్, ఆల్బేనియా, బల్గేరియా, హంగ్రీ ఒడంబడిక దేశాలూ, శత్రుస్థావరాలకు దగ్గరలో ఉండేటట్లుగా, రాకెట్టు స్థావరాలను నెలకొల్పుతో వలసి వస్తుందన్నారు.

సోవియట్ యూనియన్ నుండే ఇటలీ, గ్రీసుదేశాల రాకెట్టు స్థావరాలపై దెబ్బతీయగలం అయితే అంతకంటే దగ్గరలోనే రాకెట్ స్థావరాలను ఏర్పరచేందుకు వీలున్నవుడు మిసైల్‌లను దూరంగా ఉన్న సోవియటు యూనియన్ నుండి ఎందుకు ప్రయోగించాలి అని కృశ్చేవ్ అన్నారు.

టోటో తాలుగు వారాలు పూర్తి అయాయి

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ విడిదిలో నేడు కలుగుమంత్రులు రహస్యసమావేశం జరిపారు.

చర్చల సందర్భంలో వాతావరణం బాగున్నదనీ, మంత్రులు ముందుకెళ్ళవచ్చనీ బయటపడుతూందనిన్నా, మనకు తెలిసిన వారి తున్నట్టు లేదనీ, నేటి రహస్య సమావేశానంతరం బ్రిటిష్ ప్రతినిధిగా ఉద్యోగి పత్రికా విలేఖరులకు తెలిపారు.

నలుగురు విదేశాంగ మంత్రులూ సోమవారంనాడు సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో విడిదిలో తిరిగి రహస్యసమావేశం జరుపుతారు

లావోస్ విమానాలచే ఉత్తర వియత్నామ్ సరిహద్దుల అతిక్రమణ

హాంకాంగ్, జూన్ 6

లావోస్ రాచరికవాద ప్రభుత్వానికి చెందిన యుద్ధ విమానాలు ఉత్తర వియత్నామ్ సరిహద్దులను అతిక్రమించాయని హానోయ్ రేడియో నేడు తెలిపింది.

జెర్రాలో జరిగిన లావోస్ యుద్ధ విరమణ ఒడంబడికకు విరుద్ధంగా లావోస్ రాచరిక ప్రభుత్వపైన్యాలు పెథెట్ లావోస్ ప్రజాసైన్యంపై దాడిని కొనసాగిస్తున్నాయనీ, ఆ సైన్యాన్ని హతమార్చాలనే ఉద్దేశంతో గత కొద్దిరోజుల్లోనూ వాయుయుద్ధాలను జరిపాయనికూడా హానోయ్ రేడియో తెలిపింది

నంద్యాల తాలూకాలో పోలీసు కాల్పులు

ఒకరిమృతి, మరొకరికి గాయాలు

హైదరాబాద్, జూన్ 7

కర్నూలు జిల్లా నంద్యాల తాలూకా శిరవాడ గ్రామంలో పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఒకరు మరణించారు మరొకరు గాయపడ్డారు గ్రామంలో ఇళ్ళకట్టడాలవారు లక్ష్మీనారాయణ రాత్రి కొట్లాడుకుంటున్నప్పుడు పోలీసులు ఈ కాల్పులు జరిపారు

(వి వి)

ఎస్. ఎస్ ఎల్. సి. ఫలితాలలో జాగు

విజయవాడ, జూన్ 6

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర ప్రాంతాలలోని ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షా ఫలితాలు మరో నాలుగైదు రోజులవరకు రావని తెలుస్తున్నది

గుంటూరులో శ్రీ రాజేశ్వరావుగారి కార్యక్రమం

14 వ తేదీన బహిరంగసభ

గుంటూరు, జూన్ 7

కేరళ కార్యోన్నతం ఆదర్శంలో గుంటూరులో యీనెల 11 వ తేదీన ఏర్పాటుచేసిన శ్రీ చంద్రగాజేశ్వరరావుగారి కార్యక్రమం 14 వ తేదీకి మార్చబడింది గమనించ ప్రార్థన

లెనిన్‌గ్రాడ్ మ్యూజియంలు శ్రీకృష్ణవిగ్రహం

లండన్, జూన్ 6

సోవియట్‌లోని భారత రాయబారి శ్రీ టి టి కృష్ణమాచారి లెనిన్‌గ్రాడ్‌లోని హెర్మిటేజ్ మ్యూజియానికి దంతపు కృష్ణవిగ్రహాన్నొకదానిని అందజేశారని 'టాస్' నేడు తెలిపింది.

తిరువాంకూరు మాజీ రాజు శ్రీ చిత్రవర్మ ఆ దేవుని విగ్రహాన్ని ఈ మ్యూజియమ్ కు బహుమతిగా ఇచ్చారు ఆయన నిరుడు సోవియట్‌లో పర్యటించారు

విదేశాంగ మంత్రుల చర్చలు

నాలుగోవారం సమాప్తి

జెనీవా, జూన్ 6

జర్మనీ సమస్యను గురించి చర్చించేందుకు జరుగుతున్న విదేశాంగ మంత్రుల సమావేశం ప్రారంభమయి

ఉద్యోగులలో వైషమ్యాలు పెంచడానికిమంత్రులఎత్తుగడ

అడ్వాన్సు ఇంక్రిమెంట్లపై ప్రభుత్వోపాధ్యాయ సంఘం నిరసన

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జూన్ 7

"విధేయులుగా" ఉన్నవారికి మాత్రమే, ఎడ్వాన్సు ఇంక్రిమెంటులను యివ్వడంద్వారా ఉద్యోగులలో వైషమ్యాలను రేకెత్తించడమే కాగలదనీ, అందువలన పరిపాలనా నిర్వహణ సామర్థ్యం దెబ్బతీయటమేనని ఇటీవల ఇక్కడ జరిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ సమావేశంలో హెచ్చరించారు

గత సోమవారం ఇక్కడ ప్రదేశ్ ఉపాధ్యాయులసంఘ కార్యవర్గం, కేంద్రకార్యాచరణసంఘాల సంయుక్త సమావేశం జరిగింది

సంయుక్త కార్యాచరణ సంఘం తమ కోర్కెల విషయంలో అవలంబించిన వైఖరిని బలపరుస్తూ సమావేశం తీర్మానించారు

ఉపాధ్యాయులకు ప్రతీ ఏటాలాగు దాదాపు నలభై, ఏడైలేలవరకు ఇవ్వటమే ఉన్న బకాయిలు గురించి అడుగలేని జాప్యం చేస్తున్నందుకు విచారం వెలిబుచ్చుతూ మరో తీర్మానం చేశారు ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరారు

ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉండేటందుకుగాను అధ్యయన శిబిరాలను నడపాలనీ, పుస్తక ప్రచురణ చేయాలనీ నిర్ణయించారు

ప్రస్తుత అసాధారణ పరిస్థితులకు అవసరమైన కార్యాచరణ నిధిని నెలకొల్పాలనీ నిర్ణయించారు

ప్రత్యేకాహ్వానంపై శాసనమండలి సభ్యులు శ్రీ కాళోజీ నారాయణరావు, అతావుల్లా రహమాన్‌గారు సమావేశానికి హాజరయ్యారు (వి వి)

అ. భా. వ్రే. యూ. కాంగ్రెస్ పట్ల భారతప్రభుత్వంవివక్ష

శ్రీరాజ్ బహదూర్ గౌడ్ విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 6

అంతర్జాతీయ కార్మికసభకు ప్రతినిధివర్గాన్ని పంపుటలో, అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుపట్ల ప్రభుత్వం ప్రదర్శించిన వివక్షను విమర్శిస్తూ, పార్లమెంటులోని కమ్యూనిస్టుసభ్యుడు, ఎ. ఐ టి. యు. సి కార్యవర్గములలో ఒకరు అయిన శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్ ఒక ప్రకటన చేశారు

వారా ప్రకటనలో ఇలా అన్నారు

జెనీవాలో జూన్ మూడో తేదీన ప్రారంభమైన అంతర్జాతీయ కార్మిక సంఘం 43 వ మహాసభలో పాల్గొనబోయే భారత ప్రతినిధివర్గానికి కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నాయకత్వం వహిస్తున్నారు

కార్మికవర్గం తరఫున కార్మికులను ప్రతినిధులందరినీ ఐ యన్ టి యు సి నుండే తీసుకొన్నారు

దేశంలో కార్మికులకు బాగా ప్రాతినిధ్యం వున్న కార్మిక సంస్థలకు చెందిన ప్రతినిధులను పంపాలని అంతర్జాతీయ కార్మికసంఘం నిబంధనలలో స్పష్టంగా పొందుపరచబడివుంది భారతదేశంలో కేంద్ర కార్మిక సంస్థలలోకెల్లా ఎ ఐ టి యు సి ఏ హెచ్చు ప్రాతినిధ్యం గల సంస్థ అని ఇదివరకే ధృవపడింది

అయినప్పటికీ అంతర్జాతీయ మహాసభలో భారతీయ కార్మికుల తరఫున ప్రాతినిధ్యం వహించే గుర్తింపుకార్డు ఐ యన్ టి యు సికే ఇవ్వబడింది

ఈ రకమైన పక్షపాత వైఖరికి తన తీవ్ర అసమ్మతిని తెలుపుతూ ఎ ఐ టి యు సి అంతర్జాతీయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శికి కేబిల్ పంపింది

అంతర్జాతీయ మహాసభలకూ, పార్లమెంటరీ సమావేశాలకూ జాతీయ కార్మిక సంస్థ నిర్ణయించే, వాటి వాటి బలాబలాలను బట్టి ప్రాతినిధ్యం యివ్వాలనేది మొట్టమొదటి నుండి ఎ ఐ టి యు సి చెప్పుతూ వస్తోంది

అలాంటి ప్రతినిధివర్గమే నిజానికి అంతర్జాతీయ మహాసభలో భారత కార్మికవర్గానికి ప్రాతినిధ్యం వహించుతుంది

ఇప్పుడు భారత కార్మికవర్గం తరఫున వెడుతున్న ప్రతినిధులెవరో, వారికెంత ప్రాతినిధ్యమో తు ఎంతో చూద్దాం

తత్ఫలితమే కార్మికమంత్రి శ్రీ వి వి గిరి ఒకరు ఈ యన బొంబాయిమంత్రి శ్రీ కాంతిలాల్ షాలోపాటు అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు, దాని అనుబంధసంస్థలకు బద్ధవ్యతిరేకిగా వ్యవహరించారు కార్మిక చట్టాల్లోన్ని సూత్రాలను సంప్రదాయాలను అవకతవకలకు చిత్తరికి కార్మిక సంక్షేమ నిధులనుకూడా ఐ యన్ టి యు సి ని బలపరచడానికి వినియోగించే తత్వం ఈయనకు బాగా వుంది

బొంబాయిలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యాన వున్న జౌళిమిల్లు కార్మికుల సంఘానాయకుడైన శ్రీ అంబేకర్ ఈప్రతినిధివర్గంలో ఒకరుగావున్నారు క్రిందటి జనరల్ ఎన్నికలలో శ్రీయుత ఎ డాంగేతో బొంబాయిలో పోటీచేసి ఈయన వోడిపోయారు కెలుపొందిన శ్రీ డాంగేకు జేకేగుంతకు లోకి హెచ్చు వోట్లు వచ్చాయి

నూతనంగా స్థాపించబడిన "బొంబాయి గిర్నీ కాయ్‌గార్ యూనియన్" నేడు నిజానికి బొంబాయి కార్మికులకు ప్రతినిధి సంస్థగా వుంది ఐ యన్ టి యు సి నాయకత్వాన గల రాష్ట్రీయ మిల్లు మజదూర్ సంఘం జౌళి మిల్లు కార్మికులలో దాదాపు ప్రాతినిధ్యాన్ని కోల్పోయినదనే చెప్పవచ్చు అలాంటి సంస్థకు నాయకుడు శ్రీ అంబేకర్

కార్మికులలోనే పుట్టిన నాయకుణ్ణి ప్రభుత్వం భారతకార్మికుల ప్రతినిధిగా విదేశాలకు పంపించుతోంది

ఇంతకంటే అవమానకరమైన వైఖరి మరొకటి ఉండబోదు హైదరాబాద్ నుండి జాతీయ ట్రేడ్‌యూనియన్ తరఫున పంపిన మరొకరు శ్రీ జి సంజీవరెడ్డి ఈయన తెలంగాణాలో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఒక భాగానికి మాత్రమే ప్రతినిధి. ఈయన ముఖ్యమంత్రికి పి డబ్ల్యు శాఖమంత్రికి అనుయాయుడని అందరికీ తెలుసును

అసలు ఆంధ్ర ప్రదేశ్‌లో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు బలహీనమైన సంస్థ అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు 88 000 మంది సభ్యులుంటే తమకు 29,819 సభ్యులున్నారని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ చెప్పుకుంటూ ఉండేది ప్రాథమిక రికీలు సంతరవరకు జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సభ్యత్వం 52 వేలకు పడిపోయింది అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సభ్యత్వం 85 వేల దగ్గర నిలబడివుంది

ఇటువంటి పరిస్థితుల్లో శ్రీ జి సంజీవరెడ్డిని ప్రతినిధివర్గంలో చేర్చడం పూర్తిగా అన్యాయం

యజమానుల ప్రతినిధులలో పైగోటు రంగంలో పెద్ద పెట్టు బడిదారులు శ్రీ కస్తూర్‌లాల్, శ్రీ సింఘానియా, ఇండియన్ జూట్ మిల్స్ ఎసోసియేషన్ (యజమానుల సంస్థ) కార్మిక సలహాదారుడు ఉన్నాడు లక్షలాది పనిచేస్తున్న ప్రభుత్వ రంగం

(మిగతా 3వ పేజీలో

వికారి నామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ
విదియ రా 7-9
ఆరుద్ర రా 11-46

విశాలాంధ్ర

సోమవారం 8-6-1959

కొత్తపార్టీ

సోషలిజమంటే గిట్టని వారు ప్రస్తుత సాంఘిక వ్యవస్థలో ఎట్టిమార్పులనూ సహించని ఛాందసులు, వ్యవసాయ సంస్కరణలను వ్యతిరేకించే భూస్వాములు, పరిశ్రమల జాతీయకరణ, పబ్లిక్ రంగం విస్తరణ పనికిరానని వాదించే కరుడుగట్టిన పెట్టుబడిదార్లు - మన దేశంలో ఒక కన్సర్వేటివ్ పార్టీని స్థాపించాలని ఇటీవల కొంతకాలంనుంచి ప్రయత్నిస్తున్నారు.

తత్ఫలితమే మొన్న మద్రాసులో రాజాజీ, రంగా, మసానీ లు అధ్వర్యాన అవతరించిన 'స్వతంత్రపార్టీ'.

కన్సర్వేటివిజంపైన వున్న మోజుతోనే వీరు, ఆలోచించి, తమ పార్టీకి అదే పేరు పెట్టుకుందామనుకున్నారు కాని, బ్రిటిష్ హయాంనుండి దాని మీద భారత ప్రజలకు ఒక రకమైన ఏవగింపు ఏర్పడివుండటంవల్ల, కొందరు సంకోచించారో ఏమో, పైకిమాత్రం 'స్వతంత్ర' అని పూత పూశారు.

వీరు మద్రాసుసమావేశంలో రూపొందించిన మొత్తం రాజకీయాన్నీ, ఇచ్చినఉపన్యాసాలనూ చూస్తే యీ కొత్తపార్టీ ఎంత అభివృద్ధి నిరోధకమైన లక్ష్యాలను చేబట్టిందో సుస్పష్టం.

భూములపై యాజమాన్యం యథాతథంగానే వుండాలనీ, మార్వేడీలూ పనికిరాదనీ, వీరి అభిప్రాయం.

సోషలిస్టు పద్ధతులు మన దేశానికి సరిపడవనీ, తద్భిన్నమైనవాటి ద్వారా సామాజిక న్యాయం సమకూర్చుకోవచ్చనీ వీరి విశ్వాసం.

సంపన్నులు, ఆస్తిపరులు, ధర్మకర్తలవంటి వారని వీరి అభిమతం. జీవిత ప్రమాణాలను పెంచటమే పరమ లక్ష్యంగా గల భౌతికవాదం స్థానంలో ప్రాచీన ఆధ్యాత్మిక తత్వాలను పునః ప్రతిష్ఠించాలని వీరి పట్టుదల.

నెహ్రూ వంటివారు సోషలిజాన్ని గురించి మాట్లాడటం గాని, భ్రాంతి ప్రభుత్వం సోషలిస్టు సమాజస్థాపనను లక్ష్యంగా ప్రకటించడంగాని వీరికి సుతరామూ యిష్టంలేదు. ఇప్పుడు ఉత్తమాటలేగదా అనుకుంటే ముందుందు ఏమి మేకవుతుందేమోనని వీరి దూరాలోచన వ్యవసాయ సంస్కరణలు అనే పేరుతో చచ్చో పుచ్చో అసలు శాసనమే తలపెట్టకూడదని వీరి వాదం 'సహకార వ్యవసాయం' 'సమష్టి వ్యవసాయం' 'జాతీయకగణ' అనే పేర్లు చెవినిపడితేచాలు వీరికి పాములూ - జెర్రులూ పాకినట్లవుతుంది.

వీటిని బట్టి, ఎటువంటి కాలం తీరిన అభిప్రాయాలతో యీ కొత్తపార్టీ అవతరిస్తున్నదో, ఎంత ఛాందసమైన అభివృద్ధి నిరోధక కార్యక్రమాన్ని చేబట్టిందో, అందువల్ల దేశాభ్యుదయానికి ఎంత ప్రమాదమో వేరే చెప్పనక్కరలేదు.

ఆస్తిపాస్తులు గల భూస్వాములు, సంపన్నులైన పెట్టుబడిదార్లు మార్పు నొల్లని ఛాందసులూ యీ కన్సర్వేటివ్ పార్టీకి స్వాగతం చెపితే చెప్పవచ్చు కాని దారిద్ర్యంతో, సతమతమౌతున్న సామాన్యమానవులు, ఎంత కష్టించినా కష్టానికితగ్గ ప్రతిఫలం లభించని కార్మికులు, రైతన ప్రమాణం విపరీతంగా పెరిగి బ్రతుకే భారంగా పరిణమించిన మధ్యతరగతి ప్రజలు, సంపద ఏ కొద్దిమంది చేతుల్లోనో పోగుబడకుండా యావన్మందికీ సమానంగా పంపిణీ కావాలనివాంఛించే దేశభక్తులూ యీ కొత్తపార్టీ ఆదర్శాలను హర్షించజాలరు.

భారతదేశం బాగుపడాలంటే ఖచ్చితమైన భూసంస్కరణలు సమలుపర్చి భూమిలేనివారికి భూమి లభ్యమయ్యేటట్లుచూడాలి పబ్లిక్ రంగాన్ని విస్తరింపజేసి పారిశ్రామికాభివృద్ధిని సాధించాలి అధిక లాభార్జన నరికట్టి సంపద వికేంద్రీకృత మయ్యేటట్లు చూడాలి

దేశాభ్యుదయానికి ఇవన్నీ అవసరమేనని పెద్దపెద్ద నినాదాలిస్తూ ఆచరణలో వ్యూహాత్మకంగా పురోగమిస్తున్న ప్రజాకక్షిని దారి తప్పించి తమ పార్టీకి అధికారం సంపాదించుకోవడానికి ఇటువంటి కన్సర్వేటివ్ పార్టీ అవసరమని పాలకవర్గాలు భావించి దీని స్థాపనకు పూనుకున్నాయి. ఇదివరకే కాంగ్రెసు అధికారంలో వున్నదనీ, కాంగ్రెసు పాలనలో ప్రజలు అసంతృప్తి చెందుతున్నారనీ, కాంగ్రెసు పాలనకు ప్రత్యామ్నాయం కావాలనీ ప్రజలు కోరుతున్నారనీ, ఆ కోరికను తీర్చడానికి కాంగ్రెసు పాలనకు ప్రత్యామ్నాయంగా ఈ పార్టీ ఏర్పడిందనీ, ఇదివరకే కాంగ్రెసు పాలనలో అసంతృప్తి పెరుగుతోంది కేవలం ఒక్కటే కాంగ్రెసు పాలనకు లభించిన అసంతృప్తికి తగుతోగా సామాన్య ప్రజల్లో కాగా కేరళ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి కులు, మతతత్వవాదుల్లోనూ, భూస్వాముల్లోనూ స్వార్థపరుల్లోనూ

కేరళ ప్రభుత్వంపై నిజంగా ప్రజల్లో అసంతృప్తి పెరిగితే కేరళ కాంగ్రెసు అటువంటి పరిస్థితిని ఆప్రజలనేమీకరించేది విద్యార్థుల్లోనో, ఉపాధ్యాయుల్లోనో, కార్మికుల్లోనో, రైతుల్లోనో సమీకరించేది కానిపక్షాన చేస్తున్న పని అదికాదుగదా! ప్రభుత్వ గ్రాంటులో కమిషన్ కొట్టేటానికి వీలులేనీ, ఏ ఒక్క కులంవారికో, మతంవారికో మాత్రం ఉద్యోగాలిచ్చుకునేందుకు అవకాశం లేకనీ పోరాటాన్ని ప్రారంభిస్తున్న కుల, మత తత్వవాదులతో చేతులు కలిపి, ఉద్యమాలను జోడించి పని చేస్తున్నారు గదా!

కుల, మత తత్వాలకు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని దోహదం యివ్వడం కాంగ్రెసు సంప్రదాయానికి విరుద్ధం అని కేరళ కాంగ్రెసు వాదులకు పండిత నెహ్రూ గడ్డం చేశారు దెబ్బ్యాలకూ, సంకుచిత్వ చర్యలకూ దూరంగా వుండాలని హెచ్చరించారు?

ఈ స్పష్టమైన మాటలకు అందరూ హర్షిస్తారు కాని ఒకవైపు ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్యమానికి ఆమోదిస్తూ మరోవైపు చెప్పే యీమాటలకు కేరళలో నేడున్న పరిస్థితుల్లో విలువెంత?

"రాజకీయ కక్షలతో పాటు, కుల, మత తత్వకక్షలన్నీ పనిచేస్తున్నాయి హింసా పూరిత సంఘర్షణకు సన్నాహాలు గమనిస్తూ జరుగుతున్నట్లే కనపడుతోంది," అని పండిత నెహ్రూ యే చెబుతున్నారుగదా!

కాంగ్రెసు రాజ్యాంగ చట్టానికీ, అహింసకు కట్టుబడివుండటమన్నారు కులమత తత్వాలకు అతీతమైన రాజకీయపార్టీ అని కూడా చెబుతున్నారు

కాని కేరళలో కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకుడు శ్రీ చాళో మే 24 వ తేదీన పాలయంచర్చి ఆవరణలో చేసిన ఉపన్యాసభాగాలు గమనిస్తే వాటిలోతు తెలుస్తుంది

"కమ్యూనిజంపై అంతిమ పోరాటం జూన్ ఒకటవ తేదీని ప్రారంభమవుతుంది కేరళీయులు ఆపోరాటంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధంకావాలి అవసరమైతే తమ పిల్లలనైనా త్యాగం చేయాలి కేరళీయులు యీ పవిత్ర గృహంలో పొందిన ప్రతిజ్ఞనూ భవిష్యత్ చరిత్రకారులు బంగారపు అక్షరాల్లో చిత్రిస్తారు

"కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయటానికి యింతకంటే మంచి అవకాశం దొరకదు ఈ అవకాశాన్నే సద్వినియోగం చేసుకోవాలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని శాసనసభద్వారాగాని, ఎన్నికలద్వారాకాని తొలగించడం సాధ్యంకాదు యువకుల సాయుధశక్తితోనే యీపని చేయాలి రక్తం ధారపోసిఅయినా ప్రభుత్వాన్ని తొలగించాలి కేరళీయుడు చర్చి పెత్తనంక్రిందలేని ప్రభుత్వం కేరళలో నేటికి ఏర్పడి పనిచేస్తున్నది"

కేరళ కాంగ్రెసు నాయకుడు చెప్పిన మాట లివి కేథలిక్ మత గురువులు క్రిస్టోఫర్ దళాలను ఎంతో కాలంగా నిర్మిస్తూనే వున్నారు ఈదళ్ళ ఆయుధాలను సేకరిస్తున్నట్లూ, ఆత్మార్పణ దళాలను ఏర్పరచుతున్నట్లూ వార్తలు వస్తున్నాయి నాయర్లసంఘ నాయకుడు మన్నాత్ పద్మనాభన్ కమ్యూనిస్టు మంత్రులు "మర్యాదగా గద్దె దిగకపోతే పాడిచి చంపుతాం"అని బహిరంగంగా రెచ్చగొడుతున్నాడు

ఈ సందర్భంలో "కుల, మత తత్వాలకు దూరంగా" వుంటూ, "శాంతియుతం"గా, "ప్రజాస్వామిక పద్ధతి"లో "ప్రభుత్వాన్ని పడగొట్ట"మనే ఉద్యమానికి కేంద్ర కాంగ్రెసు నాయకత్వం ఎలా, ఎందుకు అనుమతించిందో కుంభాయిషీ చెబుతుందా?

కేంద్ర కాంగ్రెసు నాయకత్వం కేరళ ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్యమాన్ని ఆమోదించిందా? లేదా?

కేరళ పరిస్థితిపై ఒక వ్యాఖ్య

జూన్ 15 వ తేదీన కేరళలో పాఠశాలల మూసివేత కార్యక్రమాన్ని కేథలిక్ మతగురువులు, నాయర్ సంఘం వారు ప్రారంభిస్తున్నారు అంతకు మూడు రోజులు ముందుగా 12 వ తేదీన రాత్రి కుంటాలా "విముక్తి నినాదోత్సవ" ప్రదర్శనలు, కవిత్వం జరపమని కేరళ కాంగ్రెసు కార్యాచరణ సంఘం పిలుపిచ్చింది విద్యాసంస్థలనికి అనుకూలమని చూపడం తమ ఉద్యమ ప్రధాన లక్ష్యం కాదనీ, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయటమే ప్రధాన లక్ష్యం అని నాయర్ల సంఘ నాయకుడు శ్రీ పద్మనాభన్, కేథలిక్ మత గురువుల సమక్షంగా ప్రకటిస్తున్నారు కేరళ ప్రభుత్వం రాజీనామా యివ్వాలని ఒత్తిడిచేయడానికే "విముక్తి" ప్రదర్శనలు జరుగుతాయని కేరళ కాంగ్రెసు నాయకులు ప్రకటిస్తున్నారు ఎవరెన్ని చెప్పినా యీ రెండు ఉద్యమాలూ ఒకే లక్ష్యంతో ఒకే సమయాన ప్రారంభించబడుతున్నాయి పండితనెహ్రూతోసహా కాంగ్రెసు కేంద్ర నాయకత్వం, కేరళ కాంగ్రెసు నాయకులు యీ సమయంలో యీ చర్యలు తీసుకోవడానికి అనుమతి ఇచ్చారు

మైనారిటీలోనున్న వారు ప్రభుత్వ చర్యలను మార్చించాలన్నా, ప్రభుత్వాన్నే మార్చాలన్నా ప్రజాస్వామిక పద్ధతులకు సంప్రదాయాలకు లోబడి పనిచేయాలని ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటించారు. రాజ్యాంగ చట్టం ప్రకారం ఎన్నికైన ప్రభుత్వాన్ని ప్రజాశక్తిమీద ఆధారపడి, ప్రజాతంత్ర పద్ధతిలో పడగొట్టాలనుకుంటే బచ్చ ఎన్నికల వరకూ ఆగమని పండిత నెహ్రూ తరుఅన యాయులకుఎందుకు సలహా యివ్వరని కేరళత్రావుండి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రశ్నిస్తున్నారు నిజంగా రాజ్యాంగ చట్ట పరిమితిలో ప్రభుత్వాన్ని మార్చటమే ప్రజాస్వామికపద్ధతి అని శ్రీ నెహ్రూ భావిస్తే కేరళ కాంగ్రెసు యిప్పుడు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి తెచ్చే ఉద్యమం పట్టవ్యతిరేకమైనదని ఎందుకు చెప్పరు? అలా చెప్పకపోగా ఆ ఉద్యమానికి ఎందుకు అనుమతిచ్చారు?

కేరళ ప్రభుత్వం తీసుకున్న ఏ చర్య ప్రజలకు వ్యతిరేకమైంది? విద్యా విధానం మీదనా, వ్యవసాయ సంస్కరణ మీదనా, పన్నుల విషయంలోనా, మరే విషయంలో? అలాంటిది ఏదైనా వుంటే ప్రకటించి ఆ చర్యను మార్చేందుకు ఉద్యమం కొనసాగించవచ్చు కాక రాజ్యాంగ చట్టానికే కేరళ ప్రభుత్వం వ్యతిరేకంగా నిలిచిందా? అదేదో స్పష్టంగా చెప్పి చచ్చి రాజీనామా యిమ్మని కోరవచ్చు కాని ఏదీ సూటిగా ఒక్కసారన్నీ చెప్పకూడదా?

ఏదీ దొరక్కపోబట్టేనా మూకవుమ్మడిగా జనంలో ప్రభుత్వంపై తీవ్ర అసహ్యత పెరిగిందని శ్రీ నెహ్రూ సహితం చెబుతున్నారు? "మామూలు పరిస్థితుల్లో అయితే మా మా అ రాజ్యాంగ బద్ధంగా ఆందోళన చేసే వారం కాని రాజ్యాంగ చట్టాన్నీ, ప్రజాస్వామికాన్ని తారుమారు చేసే ప్రభుత్వ దుర్విధానాలను క్రింద ప్రజలు బాధపడుతూంటే ప్రేక్షకులవలె చూడలేక ప్రభుత్వం రాజీనామా యివ్వాలనే కోర్కతో ముందుకుపోతాం" అని కేరళ కాంగ్రెసు కార్యవర్గం ప్రకటించింది

ఇవే కారణాలైతే దేశం మొత్తం మీద పరిపాలిస్తున్న కాంగ్రెసుపార్టీపై జనంలో అసంతృప్తి హెచ్చుతోందనీ ఆచరణలో కనపడుతోంది అనేక పత్రికలు వ్రాస్తున్నాయి చివరకు కాంగ్రెసు నాయకులే తమపార్టీ సమావేశాల్లో అవి యాలను అంగీకరిస్తున్నారు పన్నెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెసు చేసిన వాగ్దానాలూ నెరవేరలేదు. పైగా రాజ్యాంగ చట్ట ఆదేశాలు, విద్యావిషయంలోనూ, అందరికీ పనిచూపి తిండిపెట్టే విషయంలోనూ మరింకెన్నో సందర్భాల్లోనూ అమల్లోకిరాలేదు చివరకుతమరాజ్యాంగ చట్టం క్రిందనే జరిగిన రెండు సాధారణఎన్నికల్లో ఏ ఒక్కదాంట్లోనూ ఓటుచేసిన మొత్తం ప్రజల్లో మెజారిటీ కాంగ్రెసుకు ఓటుచేయలేదు అయినా పరిపాలిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వాలన్నింటికీ "నైతికహక్కు" వుందనా కేరళ ప్రభుత్వం ఒక్కటే ఆ హక్కును కోల్పోయిందా?

వర్గాలతో కూడిఉన్న సమాజంలో ఏ వర్గానికీ అసంతృప్తిరాకుండా చేయగల ప్రభుత్వం ఒక్కటీలేదు మతపరమైన భావావేశాలూ కానరాకుండా చేసిన వాగ్దానాలను నెరవేర్చకపోయినందుకు మామూలు జనంలో కాంగ్రెసుపై అసంతృప్తిపెరుగుతోంది పండితనెహ్రూపై ప్రియులు తొలగుతున్నాయి అలాగే కేరళ ప్రభుత్వంపైనా కొందరిలో అసంతృప్తి పెరుగుతోంది కేవలం ఒక్కటే కాంగ్రెసు పాలకులపైఅసంతృప్తితో హడుగుతోగిన సామాన్య ప్రజల్లో కాగా కేరళ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తి కులు, మతతత్వవాదుల్లోనూ, భూస్వాముల్లోనూ, స్వార్థపరుల్లోనూ

కేరళ ప్రభుత్వంపై నిజంగా ప్రజల్లో అసంతృప్తి పెరిగితే కేరళ కాంగ్రెసు అటువంటి పరిస్థితిని ఆప్రజలనేమీకరించేది విద్యార్థుల్లోనో, ఉపాధ్యాయుల్లోనో, కార్మికుల్లోనో, రైతుల్లోనో సమీకరించేది కానిపక్షాన చేస్తున్న పని అదికాదుగదా! ప్రభుత్వ గ్రాంటులో కమిషన్ కొట్టేటానికి వీలులేనీ, ఏ ఒక్క కులంవారికో, మతంవారికో మాత్రం ఉద్యోగాలిచ్చుకునేందుకు అవకాశం లేకనీ పోరాటాన్ని ప్రారంభిస్తున్న కుల, మత తత్వవాదులతో చేతులు కలిపి, ఉద్యమాలను జోడించి పని చేస్తున్నారు గదా!

కుల, మత తత్వాలకు ప్రత్యక్షంగా కాని, పరోక్షంగాకాని దోహదం యివ్వడం కాంగ్రెసు సంప్రదాయానికి విరుద్ధం అని కేరళ కాంగ్రెసు వాదులకు పండిత నెహ్రూ గడ్డం చేశారు దెబ్బ్యాలకూ, సంకుచిత్వ చర్యలకూ దూరంగా వుండాలని హెచ్చరించారు?

ఈ స్పష్టమైన మాటలకు అందరూ హర్షిస్తారు కాని ఒకవైపు ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్యమానికి ఆమోదిస్తూ మరోవైపు చెప్పే యీమాటలకు కేరళలో నేడున్న పరిస్థితుల్లో విలువెంత?

"రాజకీయ కక్షలతో పాటు, కుల, మత తత్వకక్షలన్నీ పనిచేస్తున్నాయి హింసా పూరిత సంఘర్షణకు సన్నాహాలు గమనిస్తూ జరుగుతున్నట్లే కనపడుతోంది," అని పండిత నెహ్రూ యే చెబుతున్నారుగదా!

కాంగ్రెసు రాజ్యాంగ చట్టానికీ, అహింసకు కట్టుబడివుండటమన్నారు కులమత తత్వాలకు అతీతమైన రాజకీయపార్టీ అని కూడా చెబుతున్నారు

కాని కేరళలో కాంగ్రెసు శాసన సభాపార్టీ నాయకుడు శ్రీ చాళో మే 24 వ తేదీన పాలయంచర్చి ఆవరణలో చేసిన ఉపన్యాసభాగాలు గమనిస్తే వాటిలోతు తెలుస్తుంది

"కమ్యూనిజంపై అంతిమ పోరాటం జూన్ ఒకటవ తేదీని ప్రారంభమవుతుంది కేరళీయులు ఆపోరాటంలో ఎంతటి త్యాగానికైనా సిద్ధంకావాలి అవసరమైతే తమ పిల్లలనైనా త్యాగం చేయాలి కేరళీయులు యీ పవిత్ర గృహంలో పొందిన ప్రతిజ్ఞనూ భవిష్యత్ చరిత్రకారులు బంగారపు అక్షరాల్లో చిత్రిస్తారు

"కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయటానికి యింతకంటే మంచి అవకాశం దొరకదు ఈ అవకాశాన్నే సద్వినియోగం చేసుకోవాలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని శాసనసభద్వారాగాని, ఎన్నికలద్వారాకాని తొలగించడం సాధ్యంకాదు యువకుల సాయుధశక్తితోనే యీపని చేయాలి రక్తం ధారపోసిఅయినా ప్రభుత్వాన్ని తొలగించాలి కేథలిక్కు చర్చి పెత్తనంక్రిందలేని ప్రభుత్వం కేరళలో నేటికి ఏర్పడి పనిచేస్తున్నది"

కేరళ కాంగ్రెసు నాయకుడు చెప్పిన మాట లివి కేథలిక్ మత గురువులు క్రిస్టోఫర్ దళాలను ఎంతో కాలంగా నిర్మిస్తూనే వున్నారు ఈదళ్ళ ఆయుధాలను సేకరిస్తున్నట్లూ, ఆత్మార్పణ దళాలను ఏర్పరచుతున్నట్లూ వార్తలు వస్తున్నాయి నాయర్లసంఘ నాయకుడు మన్నాత్ పద్మనాభన్ కమ్యూనిస్టు మంత్రులు "మర్యాదగా గద్దె దిగకపోతే పాడిచి చంపుతాం"అని బహిరంగంగా రెచ్చగొడుతున్నాడు

ఈ సందర్భంలో "కుల, మత తత్వాలకు దూరంగా" వుంటూ, "శాంతియుతం"గా, "ప్రజాస్వామిక పద్ధతి"లో "ప్రభుత్వాన్ని పడగొట్ట"మనే ఉద్యమానికి కేంద్ర కాంగ్రెసు నాయకత్వం ఎలా, ఎందుకు అనుమతించిందో కుంభాయిషీ చెబుతుందా?

పద్మనాభన్ ఉద్యమం భారత రాజ్యాంగానికే సవాల్

కేరళన్యాయశాఖామంత్రి శ్రీ కృష్ణయ్యర్ ప్రకటన

కోయంబత్తూర్, జూన్ 5

కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి నాయర్ సంఘ నాయకుడు శ్రీ పద్మనాభన్, క్రైస్తవ మిషనరీలు ప్రారంభించనున్న ఉద్యమం, భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక సవాలు అని కేరళ న్యాయమంత్రి శ్రీ వి ఆర్ కృష్ణయ్యర్ నేడొక బహిరంగసభలో హెచ్చరించారు

అందుచేత ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించవలసింది ఒక్క కేరళ ప్రజలు మాత్రమేగాదని, యావద్భారత ప్రజలు ఇందుకు వ్యతిరేకంగా ధైర్యంతో ఆందోళన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

శ్రీ కృష్ణయ్యర్ యింకా యిలా అన్నారు

ఎన్నికల్లోనో, లేక శాసనసభలోనో మెజారిటీ లభించనప్పుడు ప్రభుత్వాలు మారడం మనకు కొత్తకాని, కేరళలో నేడిటువంటి స్థితేలేదు అయినప్పటికి కేరళ ప్రభుత్వాన్ని కూలద్రోయాలనేది కొన్ని శక్తులు తమ అభిమతంగా పెట్టుకున్నాయి ప్రభుత్వాన్ని ఎలా కూలద్రోయనున్నారో నాకు తెలియదు ఈ కూలద్రోయడం ప్రభుత్వ సచివాలయంలో? ప్రభుత్వ ఆఫీసులలోని 'వాలంటీర్ల'ను త్రోలడం ద్వారానా? లేక పాఠశాలలను మూసివేయడం ద్వారానా? ప్రభుత్వాలను కూల్చడానికి ఒక వైపున రాజ్యాంగ పద్ధతి వుండగా ఇటువంటి ఉద్యమాన్ని లేవదీయడం ఏ ప్రజాస్వామ్య దేశంలో కూడా కనీ వినీ ఎరగని సంఘటన అని శ్రీ కృష్ణయ్యర్ పేర్కొన్నారు

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకని కేరళలోని క్రైస్తవ చర్చిలలో వేలాదిమంది వాలంటీర్లకు శిక్షణ యిస్తున్నారని ఆయన తెలియజేశారు

విద్యామంత్రి ప్రకటన

తిరువనంతపురం, జూన్ 5

పాఠశాలలు తెరిచి తెరచేతేదీని పరిగొంత పొడిగించే ఉద్దేశం కేరళ ప్రభుత్వానికి లేదని కేరళవిద్యామంత్రి శ్రీ ముండస్సేరి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

విద్యాసంస్థల్ని ఉపసంహరించుకోనికోరితమ పాఠశాలలను తెరవబోతున్నామని కొంతమంది మేనేజర్లు ప్రభుత్వానికి తెలియజేశారని, పాఠశాలలను మూసివేస్తే తగు చర్యలను ప్రభుత్వం తీసుకోవలసి వస్తుందని వారికి గమనాధాన మిచ్చామని ఆయన తెలియజేశారు

అమెరికానుండి గోధుమల దిగుమతి

మరో 10 లక్షల టన్నులకు ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 5

పిఎల్ 480 పథకం క్రింద 1958 లో అమెరికాతో చేసుకొన్న ఒప్పందం ప్రకారం మన దేశం దిగుమతి చేసుకోవలసిన 28 లక్షల టన్నుల గోధుమలకు ఇంతవరకు 18 లక్షలటన్నులు దిగుమతిఅయ్యాయి ఇంకా దిగుమతి కావలసిన 10 లక్షల టన్నులు ఈ సంవత్సరం సెప్టెంబరు నాటికి చేరతాయి

ఇంతక్రితం 1956 లోను, జూన్ 1958 లోను రెండు ఒప్పందాలు జరిగాయి ఇందులో రెండవ ఒప్పందం ప్రకారం చాలా స్వల్ప మొత్తం అంటే 5 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి చేసుకోడానికి నిర్ణయించుకున్నారు

ఇప్పుడు అమెరికాతో భారతదేశం నాల్గవ ఒప్పందం చేసుకోనున్నది ఈఒప్పందంక్రింద భారతదేశం ముప్పై లక్షల టన్నుల గోధుమలను దిగుమతి చేసుకోవటంతో 1960 నుండి ఈ దిగుమతులు ప్రారంభమవుతాయి

మనకు విస్తారం దిగుమతి చేసేదేశం ప్రస్తుతం ఒక్క బర్మామాత్రమే బర్మా వారం 35 లక్షల టన్నులబియ్యం దిగుమతికి బర్మాలోకూడా భ్రాంతి దేశం ఒక ఒప్పందం తదుపరులోవచ్చు.

ఇంజనీరింగ్ డిప్లొమా ఫలితాలు

హైదరాబాద్, జూన్ 5

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖలో 1959 లో నిర్వహించిన సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లొమా పరీక్షలలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు వుత్తీర్ణులయ్యారు

సివిల్ ఇంజనీరింగ్

మొదటి తరగతి

వరుస నెంబర్లు, 3 4 5 7 8 10 15 18 19 21 26 28 29 32 36 37 40 టు 44 46 టు 49 53 56 60 77 78 79 82 83 84 87 టు 91 93 95 96 101 03 టు 05 08 09 10 12 18 19 20

రెండవ తరగతి

వరుస నెంబర్లు 1 6 13 14 20 23 25 27 34 38 45 50 54 55 57 58 59 65 67 టు 76 80 81 86 89 92 94 98 99 100 2 7 11 14 15 16 21 23 టు 28 30

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్

మొదటి తరగతి

వరుస నెంబర్లు 131 32 36 41 43 44 45 టు 49 55 58 టు 61 63 టు 66 67 69 70 72

రెండవ తరగతి

వరుస నెంబర్లు 133 34 35 37 39 42 50 55 56 57 62 67

మెకానికల్ ఇంజనీరింగ్ - మొదటి తరగతి

వరుసనంబర్లు 173 75 77 81 83 87 88 90 93 95 96 98 99 200 3 టు 7 9 10 11

రెండవతరగతి

వరుసనంబర్లు 174 76 78 79 80 82 84 86 89 91 97 201 23

ఒకటి రెండు సబ్జక్టులలో తప్పి దరిమిలా జరిగే పరీక్షలకు కూర్చొనుటకు అనుమతించిన వారి నంబర్లు

(1) సివిల్ ఇంజనీరింగ్-డ్రాయింగ్ VI 11 12 16 24 51 52

(2) కానిక్రి ఇంజనీరింగ్, రోడ్లు 62 మాత్రం.

(3) ఎస్టిమేటింగ్ (2) 66 మాత్రం

రెండు సబ్జక్టులలో మాత్రం తప్పిన వారు

(1) స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ (4) 2 30 35.

(2) (i) సర్వేయింగ్ (ii), సివిల్ ఇంజనీరింగ్ డ్రాయింగ్ (4) 9 మాత్రం

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రెండు సబ్జక్టులలో ప్యాసయినవారు.

ఎలక్ట్రికల్ మెషినరీ (iii) ఎలక్ట్రికల్ మెజర్మెంట్సు 153 171

మెకానికల్ ఇంజనీరింగ్ ఒక సబ్జక్టులో పోయినవారు

మెకానికల్ డిజైను, డ్రాయింగ్ 192 మాత్రం

ఏలూరు జూట్ కార్మిక సంఘం ఎన్నికలు

ఏలూరు, జూన్ 1

ఏలూరు జూట్ కార్మికసంఘ వార్షికోత్సవ సందర్భంలో కార్మిక ప్రాంతమైన గాంధీనగరంలో బహిరంగసభ జరిగింది సభాధ్యక్షులు శ్రీ ఎ సర్వేశ్వరరావుగారు వార్షిక మహోత్సవాన్ని గురించి ప్రసంగించి కార్మిక నాయకులను పరిచయం చేశారు

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ జోన్నభట్ల సత్యనారాయణగారు ప్రసంగిస్తూ, కేరళసంఘటన కృష్టించే కార్మికులు, జీవితావసరవస్తువుల ధరలను ప్రభుత్వం అదుపులో వుంచలేకపోవడం వల్లనూ, నిరుద్యోగంవల్లనూ పడుతున్న అగచాట్లను వివరించారు రెండవ పంచవర్ష ప్రణాళికలో 80 లక్షల మందికి ఉద్యోగం చూపుతానన్న ప్రభుత్వం, సోషలిస్టు వ్యవస్థను స్థాపించిన ప్రభుత్వం, పరిశ్రమలనుగాని వ్యవసాయాన్ని ఎలా పెంచుతూందో, కరిబిడి కని కార్మికులు, మైకా, సిమ్మెంటు కార్మికులు ఏ విధంగా నిరుద్యోగులయినారో తెలిపారు ఐ ఎన్ టి యు సి ద్వారా కార్మిక ఐక్యతను నిర్మించి పునాది వర్గాలను దెబ్బతీసి కాంగ్రెసు పాలన కొనసాగేటానికి వుంటానికి గాను శ్రీ సంజీవరెడ్డి వేస్తున్న ఎత్తుగడలను వివరించి అభివృద్ధివిరోధకులు ఈ విధానాలను అరికట్టాలని ప్రజలను హెచ్చరించారు

కార్మిక నాయకులు, పార్లమెంటు సభ్యులూఅయిన శ్రీ జె వి కె వల్లభరావుగారు వుపన్యసిస్తూ, కార్మిక సంఘాలను ఏర్పరచటంలో కలతంలో కార్యకర్తలు పడిన యిక్కట్టులను తెలుపుతూ నేటి కార్మికోద్యమ స్థితిని వివరించారు భారత దేశానికి సామ్యవాదమువలనకుని మెట్టమొదటిసారిగా ఆంధ్రా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఒక్కటే ప్రకటించింది క్రమక్రమంగా అన్నిపార్టీలవారూ సోషలిజం నోటితో కావాలంటూనే ఆచరణలో దానికివ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారు అని అన్నారు

సూచన కార్యవర్గం

అంతకుముందు 1959 60 సంవత్సరానికిగాను జూట్ లేబర్ యూనియన్ కార్యవర్గ సభ్యులుగా దిగువ వారు ఎన్నుకోబడినారు

శ్రీ గారపాటి సత్యనారాయణగారు అధ్యక్షులుగానూ, శ్రీయుతులు యస్ వి యన్ కపర్దీ, వి రోధి పెంటయ్య, అల్లంకి పానకాలు, కోడి రాములుగార్లు ఉపాధ్యక్షులుగానూ, పూడి అప్పలస్వామిగారు కార్యదర్శిగానూ, ఎ సర్వేశ్వరరావు, పిట్ల సుబ్బారావు, మెట్టపల్లి అచ్యుత రామయ్యగార్లు సహాయ కార్యదర్శులుగానూ, శ్రీయుతులు వి విజయబాబుగారు కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు వీరుగాక డిస్ట్రాక్టు మెంబర్లుగా 17 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కేరళ కాంగ్రెసు అధ్యక్షునికి అచ్యుతమీనన్ జవాబు

తిరువనంతపురం, జూన్ 6

పాఠశాలలను తెరవాలనుకునేవారిని తెరువకుండా చేయాలని ప్రయత్నిస్తే సంఘర్షణ ఏర్పడుతుంది కాబట్టి, అట్టి ప్రయత్నం చేయకూడదని, కరీంగం ఇప్పుడైనా కాంగ్రెసు నిర్ణయించినందుకు హర్షాన్ని తెలియచ్చుతూ, కేరళ హోంశాఖామంత్రి శ్రీ అచ్యుత మీనన్ ఒక ప్రకటనచేశారు

ఆ ప్రకటనలో, కేరళ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకర్, కమ్యూనిస్టు ప్రభుత్వంపైన చేసిన అభాండాలకు కూడా ఆయన జవాబు చెప్పారు

కాంగ్రెసు ఉద్యమాన్ని ప్రారంభించడానికి జూన్ 12 న హర్తాలు మొదలు పెట్టేందుకు శ్రీ శంకర్ చెప్పిన కారణాలు కేవలం తప్పుడు తప్పులతోనూ, ఊహాగానాలతోనూ నిండి ఉన్నాయన్నారు

పాఠశాలల మూసివేత ఉద్యమం ప్రజాభిమానాన్ని చ

వేలము నోటీసు

కృష్ణాజిల్లా బందరు తాలూకా కప్పల దొడ్డి పంచాయితీ తాలూకు కిరసనాయిలు విధి దీపములకు సంబంధించిన కేటగిరీ స్థంభములు, దూములు, బ్రేములు వగైరా సామానులు 20-6-59 తేది సాయంత్రము గం 3 లకు పంచాయితీ ఆఫీసువద్ద బహిరంగ వేలము చేయబడును డిపాజిట్టు రూ 25/- మరుసటిరోజుకల్లా తెలియజేయబడును

బూసం శంకరయ్య ప్రెసిడెంటు
కప్పలదొడ్డి పంచాయితీ

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, ఆచంట పంచాయితీ యీ దిగువ నుదహరించిన పనులు కొరకు, అనగా 1959-60 సం॥కు స్టేషనరీ, లైటింగు కన్జర్వెన్సీ, సామానులు కొరకున్నూ, నీలు చేయబడిన కాంట్రాక్టర్లు తేది 15-6-59 సం॥ సోమవారం సాయంకాలము గం 4-0 అవకు, యీ దిగువ పంతకము చేసిన వారిచేగాని, వారి అధికారము పొందిన మరియొకరిచేగాని తీసుకొనబడును సదరు టెండర్లు ఆ దేశోజు గం 5-0 లకు, టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు రకములు తదితర వివరములు, ఆఫీసువద్ద చేయుకాలములో తీసుకొనవచ్చును.

1 బండి మీరయ్య యింటినుండి బండి రామయ్య యింటివరకు రచ్చీషు చేయుటకు ఎస్టిమేటు మొత్తం రు. 400 ధరావతు రు 20/-.

2 కాపులపాలెం రామాలయం నుండి, జల్లాబోడ్డు రోడ్డువరకు మెటల్ చేయుటకు ఎస్టిమేటు మొత్తం రు. 500/-, ధరావతు రు 25/-.

3 సంత బజారునుండి, జొన్నాస్వామి యింటివరకు మెటలు చేయుట ఎస్టిమేటు మొత్తం రు 370/-, ధరావతు రు 20/-

4 మేకా యీశ్వర్లు యింటినుండి, యస్ అచయ్య యింటివరకు మెటలు చేయుట ఎస్టిమేటు మొత్తం రు. 850/-, ధరావతు రు 17-50.

5. పాలబోయిన రామ్మూ యింటి నుండి బండి మీరయ్య యింటివరకు మెటల్ చేయుట ఎస్టిమేటు మొత్తం రు 450/-' ధరావతు రు 22 50

6 చినపేటలో మరుగుదొడ్డికి తడికలు కట్టుట రు 320/-, ధరావతు రు 17-50

7 మూసెంబారి పెంటవద్ద ముల పర్రు బ్రాంచి కాలువకు సిమ్మెంటు లేపు కట్టుటకు ఎస్టిమేటు మొత్తం రు 330/-, ధరావతు 17/-

8 జొంతువారిపాలెంవద్ద, ముల పర్రు బ్రాంచి కాలువకు సిమ్మెంటు లేపు కట్టుటకు ఎస్టిమేటు మొత్తం రు 330/-, ధరావతు థ 17/.

(సం) పెరిపేటి సత్యనారాయణ,
ప్రెసిడెంటు, 4-6-59

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పరిశ్రమలు, వాణిజ్య డైరెక్టరు కార్యాలయం,
హైద్రాబాదు-దక్కన్

1922 పరిశ్రమలకు మద్రాసు స్టేట్ సహాయచట్టం - 1923 లో 5 వ చట్టం 1956 XXX ఆంధ్ర సవరణ చట్టంలో పొందుపరచబడిన 1922 పరిశ్రమలకు మద్రాసు స్టేట్ సహాయ చట్టం - 1923 లో 5 వ చట్టం-క్రింద ఎమ్/ఎస్ శ్రీలక్ష్మి టెయిల్ఫక్స్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని రూ 1,00,000 లక్ష రూపాయలు అర్హ అడిగింది ఈ సంస్థకు దాని మేనేజింగ్ పార్టనర్ శ్రీ ద్వారంపూడి వెంకటరెడ్డి, ద్వారపూడి, రామచంద్రపురం తాలూకా, తూర్పుగోదావరి జిల్లా, ప్రాతినిధ్యం వహిస్తారు అదనపు భవనాలను నిర్మించుటకు, అదనపు యంత్రాలను కొనుటకు, ముడి సరుకును, ఇంధనాన్ని కొనుటకూ, యిప్పుడున్న అప్పు కొనుగోలు అప్పును తీర్చుటకు, కట్టుబడి పర్చింగుకి యీ అప్పు అడగబడింది భూములను, భవనాలను పరికరాలను ఇందుకు హామీ యివ్వడం జరిగింది

ఎవరికయినా యీసహాయంచేయడం పట్ల అభ్యంతరం వుంటే తాము వచ్చి అభ్యంతరం చెప్పే ఉద్దేశమున్నదని హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరుకి తెలియజేయాలి అప్పుడు తమ తరుపేమ, చిరునామా, వృత్తుల వివరాలను తెలపాలి అభ్యంతరాన్ని సరికల కారణాలను కూడా సంగ్రహంగా తెలపాలి అభ్యంతరాన్ని తెలిపే నోటీసును ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, హైదరాబాద్‌కి ఈ ప్రకటన ప్రకటించబడిన తేదీ నుంచి 30 రోజులలోగా అందాలి. ఏమైనా అభ్యంతరాలుంటే వాటిని ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరు, హైద్రాబాదు దక్కన్, హైదరాబాదు చిరాగ్ ఆలీలేన్‌లోనున్న ఆయన కార్యాలయంలో వినిపించాలి ఆయన అలా వాటిని వినిపించే తేదీ లగువాత తెలియచేయబడుతుంది.

(సం) పరిశ్రమల, వాణిజ్యశాఖ
డైరెక్టరు తరఫున

ఎన్నికల తరుణంలో వార్డుల మార్పిడి

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గం నిరసన

గుంటూరు, జూన్ 5

గ్రామ పంచాయితీలకు వార్డుల విభజనజరిగి ఎన్నికలు జరుగనున్న తరుణంలో, స్థానిక భూస్వాముల, కాంగ్రెసు నాయకుల ఒత్తిడికి లొంగి ప్రభుత్వం వార్డులను పునర్విభజిస్తున్నదనీ ఇది అక్రమమని ఖండిస్తూ గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీర్మానించింది.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశము రేపటికలల మూడు రోజులు జిల్లా పార్టీ కార్యాలయములో జరిగింది పార్టీనిధి వసూళ్ళ కార్యక్రమాన్ని సమీక్షించింది జిల్లాలో యిప్పటివరకైన వసూళ్ళు మొత్తం రు 40 వేలు జిల్లా, రాష్ట్ర కమిటీల కోటాలను వెంటనే పంపాలని తాలూకా కమిటీలను కోరింది. అనంతరం యీ క్రింది తీర్మానం చేశారు

"గ్రామపంచాయితీలకు వార్డుల విభజనజరిగి యెన్నికలు జరుగనున్న తరుణంలో జిల్లాలో గ్రామభూస్వాములు, కాంగ్రెసుపార్టీ నాయకుల ఒత్తిడికి లొంగి కొన్ని చోట్ల ప్రభుత్వం వార్డుల పునర్విభజనకు ప్రయత్నిస్తున్నది గ్రామాల్లో ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా జరుగుచున్న యిట్టి అక్రమ చర్యలను ఖండిస్తూ, చివరినిమిషంలో జరుగుచున్న యీ వార్డుల విభజన కార్యక్రమాన్ని విరమించాలని ఈ కార్యవర్గం కోరుతున్నది"

గ్రామపార్టీ శాఖల నాయకులు స్కూలు జూలై మొదటివారంలో గుంటూరులో జరుగుతోంది 100 మంది విద్యార్థులకు ప్రవేశముంటుంది ముఖ్యంగా పెట్టి తాలూకాలనుంచి విద్యార్థులను పంపుటకు కృషిచెయ్యాలి

కేరళ వారోత్సవం

పార్టీ కేంద్ర సెక్రటేరియట్ నిర్ణయానుసారం జిల్లాలో కేరళ వారోత్సవాన్ని జయప్రదం చేయాలని అన్ని పార్టీ శాఖలను కార్యకర్తలను కోరుతున్నది. అభ్యుదయ శక్తులతో కలసి యీ వారాన్ని ఘనంగా జరపాలి

పెనుబర్తిలో పార్టీ నిధి వసూళ్లు

నెల్లూరు, జూన్ 2

నెల్లూరు తాలూకా పెనుబర్తి గ్రామంలో మే 30, 31 తేదీలలో పార్టీనిధి వసూళ్ళకై, జిల్లా సమితి కార్యదర్శి శ్రీ బి శంకరయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ జి ఎ పద్మనాభయ్యగార్లు, తాలూకాకమిటీ సభ్యులు శ్రీ తుళ్ళూరి వెంకయ్య, శ్రీ సుందరయ్య ఇంకా స్థానిక కార్యకర్తలు దళంగా ఇంటింటికి వెళ్ళారు రాజకీయ విశేషాలు లేకుండా పేదవారినుండి భూస్వాముల వరకు తమకు తోచిన పట్టుకు విరాళాలిచ్చారు సగటుగా రు 10॥/- అ, 2 ముంతల కల్లు వసూలయినాయి రు 173/- అ, 4 ముంతల కల్లు వాగ్దానాలు చేయబడ్డాయి.

రేడియో

మంగళవారం, జూన్ 9

విజయవాడ

ఉదయం 6 30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-0 తెలుగు, 7-15 ఎమ్ గోపాలాచారి, డి పాండురంగరాజు వయొలిన్, 7-45 సంగీతశిక్షణ, 8-0 ఆంగ్ల, 8 15 హిందీ, మధ్యాహ్నం 12-30 (స్టూడియో), 1-0 కార్మికులకు (హైద్రాబాద్ ఎ నుండి రిలే), 1 30 (గ్రామీణ), 1-50 తెలుగు సాహిత్యసంగీతం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యవంతిని, 7-45 రాష్ట్రపాస్తరము, 8-0 రామకరపు సుబ్బారావు వీణ, 8 30 శ్రోతల కోరిన పాటలు, 9-0 ఆంగ్ల, 9-15 జానపద నిలయ విద్వాంసులు, 9-30 ఎ॥ ఆర్ వాద్యబృందం, 10-0 ఎమ్ గోపాలాచారి, డి పాండురంగరాజు వయొలిన్, 10-30 సమాప్తి.

హైద్రాబాద్-బి

ఉదయం 6-30 సుప్రభాతం మధ్యాహ్నం 12-30 ఆకాలతరంగిణి, 2-0 వయొలిన్ నిలయ విద్వాంసుడు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తెలుగు, 7-15 గ్రామస్థులకు, 7-30 కథానిక అమరేంద్ర (విజయవాడ నుండి రిలే) 7-45 వీణ నిలయ విద్వాంసుడు 8-0 (గ్రామీణ), 9-15 (గ్రామీణ) 9-30 జానపదం (ఉర్దూ), 10-30 సమాప్తి

పంచాయితీ ఎన్నికలు

బోధ్ తాలూకాలో కమ్యూనిస్టు అభ్యర్థుల విజయాలు

బోధ్, జూన్ 2

బోధ్ తాలూకాలోని కొన్ని గ్రామాలలో కాంగ్రెసువారు పటేళ్ళు, పట్వారీల మద్దతుతో కాంగ్రెసుకు ఓటు చేయనిచో, తక్కావీ బకాయి యిప్పించమని, యిచ్చిన వాటిని వసూలు చేసెదమని, బీద హరిజనులు పాసుచేసుకొనుచున్న ప్రభుత్వభూములను లాగుకొనెదమని భయపెట్టారు కొందరు గూండాలకు కల్లు త్రాగించి ఓటర్లను భయపెట్టించారు పసుపు విద్యుత్తుతో ప్రమాణాలు చేయించారు అయినా ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆయా ప్రాంతాల్లో క్రింది విధంగా గెలిపించారు

ధన్నారు గ్రామములో (6 సీట్లు) 4 స్థానాలకు పోటీచేసి 3 స్థానాలు గెల్చుకున్నది 2 స్వతంత్రులు పోటీ లేకుండా ఎన్నికైనారు

పాచ్చరలో (6 సీట్లు) 6 స్థానాలకు పోటీచేయగా 3 స్థానాలు కమ్యూనిస్టు పార్టీకి వచ్చాయి

తేజాపూర్ (6 సీట్లు) 4 సీట్లు వచ్చాయి. యిందులో ఒక పార్టీ అభ్యర్థి పోటీలేకుండా ఎన్నికైనాడు

పడూరు (6 సీట్లు) కాంగ్రెసు తరపున గొప్ప జమీందారు, పటేందారు యగు రాజేశ్వరరావును నిలబెట్టారు ఆయనకు పోటీగా సయ్యద్ పుమర్ అను బీద ముస్లిమును కమ్యూనిస్టుపార్టీ నిలబెట్టింది రాజేశ్వర్‌రావు ఓటర్ల దగ్గరకు వెళ్ళి హిందువులైన మీరు మీ ఓట్లు ముస్లిముకు యిచ్చెదరా? అని భయపెట్టుచు ప్రమాణాలు చేయించారు గూండాలకు సారా త్రాగించి కొట్లాట పెట్టించారు అయినా ఓటర్లు కమ్యూనిస్టు అభ్యర్థిని గెలిపించారు 5 గురు పార్టీ బలపరచిన స్వతంత్ర అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారు

మొఖర (6 సీట్లు) 2 సీట్లకు కమ్యూనిస్టుపార్టీ పోటీ చేయగా రెండు పార్టీకి వచ్చాయి పార్టీ బలపరచిన 4 గురు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నికైనారు

అడెగామ (6 సీటు) 4 స్థానాలకు కమ్యూనిస్టులు పోటీచేసి 3 స్థానాలు గెల్చుకున్నారు

గిరిజము (6 సీట్లు) ఒక స్థానానికి పోటీ జరుగగా పార్టీఅభ్యర్థి గెలుపొందాడు 3 గురు పార్టీఅభ్యర్థులు పోటీలేకుండా యెన్నుకోబడినారు

కుమారి (6 సీట్లు) 2 సీట్లకు పోటీ జరుగగా 2 స్థానాలు పార్టీకే లభించినవి ఒక పార్టీ అభ్యర్థి, పార్టీ బలపరచిన స్వతంత్ర అభ్యర్థి ఒకరూ పోటీలేకుండా ఎన్నికైనారు

మొత్తము తాలూకాలో 34 గ్రామపంచాయితీలు గలవు యిందులో మూడింటికి ఎన్నికలు రద్దుచేయబడి తక్కిన వాటిలోనుండి 12 పంచాయితీలు పోటీలేకుండా కమ్యూనిస్టులకు వచ్చినవి 6 పంచాయితీలు పోటీచేసి గెల్చుకున్నది. మొత్తము 18 పంచాయితీలు యిప్పటికి కమ్యూనిస్టుపార్టీ గెల్చుకున్నది

ఖమ్మంజిల్లా మధిర తాలూకా మనవోలు (6 సీట్లు) పంచాయితీ ఎన్నికలు మే 31 వ తేదీన జరిగినవి కమ్యూనిస్టు పార్టీకి కాంగ్రెసుకు 6 సీట్లకు తీవ్రమైన పోటీ జరిగినది జిల్లా కాంగ్రెసు నాయకత్వం యావత్తు కదిలి మోసపు వాగ్దానాలు, కులతత్వాలు రెచ్చగొట్టారు చివరకు అన్నిసీట్లలోనూ కాంగ్రెసు ఓడిపోయినది అన్ని స్థానాల్లోను కమ్యూనిస్టులు గెలిచారు గెల్చినఅభ్యర్థులను బ్రహ్మాండంగా ఊరేగించారు

భువనగిరి తాలూకా చేగంపేట గ్రామ పంచాయితీ మొత్తం 6 సీట్లలో పోటీలేకుండ కాంగ్రెసుకు 1, కమ్యూనిస్టుపార్టీకి 1 వచ్చాయి పోటీ జరిగిన నాలుగు స్థానాలు కమ్యూనిస్టు అభ్యర్థులు గెల్చుకున్నారు

ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా మస్టిబండ గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 17 న జరిగాయి ఈగ్రామం కాంగ్రెసుపార్టీ, అశ్వారావుపేట బాపుకు - కంచుకోట యిక్కడ కమ్యూనిస్టుపార్టీని అభిమానించే వారు కొందరున్నారు వీరిని అశ్వారావుపేటబాబు దారుణంగా అణచివేసేందుకుగాను పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు పురుషోత్తంరావు సహాయంతో కర్రపాళ్లేడు దీని ఫలితంగా దీక్షాశీలురైన యువకులు కర్రుండి బయటకువచ్చి తాలూకా కమ్యూనిస్టుపార్టీతో సంబంధాలు పెట్టుకొని పటిష్టమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మిస్తున్నారు ఈ గ్రామంలో ఆరుసీట్లున్నాయి అన్ని సీట్లకు కమ్యూనిస్టుపార్టీ పోటీపెట్టి ముప్టిబండలో వున్న మూడుసీట్లు గెల్చుకున్నది ఇక కాంగ్రెసు గెల్చింది దీని శివారు గ్రామాంలోని మూడుసీటు మాత్రమే

పాచవరం (6 సీట్లు) గ్రామ పంచాయితీ ఎన్నికలు మే 19 న జరిగాయి ఈ గ్రామం కమ్యూనిస్టుపార్టీకి బలమైనది ఆరుసీట్లకు కమ్యూనిస్టుపార్టీ పోటీ పెట్టింది ఇక్కడ కాంగ్రెసువారికి గెలిచే దైర్యంలేదు అందుచేత అవిరీతి కరమైన స్థలుల ద్వారా కమ్యూనిస్టు పార్టీ నామినేషన్లు మూడింటిని త్రోసివేయించారు దీనికిని సవగా చుంద్రుమర్తి అను కాంగ్రెసు అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు మిగతా రెండు సీట్లు కోర్టులో దావాలో వున్నవి

మూడుసీట్లకు ఎలక్షన్ జరిగింది ఎలక్షన్‌కు ముందుగా 144, వ సెక్షన్ పెట్టడం అందువల్ల ప్రచారం సాగించేందుకు వీలు చిక్కలేదు అయినప్పటికి మూడు సీట్లలో రెండు సీట్లు కమ్యూనిస్టు అభ్యర్థులు గెలిచారు ఒక సీటు చావు బ్రతుకులమీద కాంగ్రెసు దక్కించుకున్నది

తుంగుతూరు పంచాయితీ ఎన్నికల్లో అక్రమాలు

కమ్యూనిస్టుపార్టీచే ఎన్నికల బహిష్కరణ

ఒంగోలు, జూన్ 3

ఒంగోలుతాలూకా తుంగుతూరు పంచాయితీ ఎన్నికలు జూన్ 1 వ తేదీన జరిగాయి ఈ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసువాదులు ప్రభుత్వ యంత్రాంగాన్ని యథేచ్ఛగా వాడుకున్నారు ఆభరణాల వార్డుల విభజనకు ప్రతివాదనలు పంపించి ముందు ఎన్నికలతేదీని మార్పించారు ఆతరువాత పళ్ళి మొదటప్రకటించిన తేదీనే అనగా జూన్ 1 వ తేదీన-ఎన్నికలు-జరుగుతాయని ప్రకటింపజేశారు. నామినేషన్ల కాలపరిమితి దాటిపోయిన తరువాతగూడా అయిదవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్లను అధికారులు తీసుకున్నారు

ఈవిధంగా అధికారుల చేతనయిచ్చువచ్చినట్లు చేయించుకున్నారు. కాంగ్రెసువారు చేసిన ఈ అక్రమాలకు నిరసనగా కమ్యూనిస్టుపార్టీవారు, మాజీ కృష్ణన్ లాక్ పార్టీవారు ఈ ఎన్నికలను బహిష్కరించారు (వి వి)

గంగవరం

ఒంగోలు తాలూకా గంగవరం గ్రామ పంచాయితీ ఎన్నికలు జూన్ 1 వ తేదీన జరిగినవి పెత్తం 7 సీట్లకుగాను కమ్యూనిస్టుపార్టీ బలపరచిన అభ్యర్థులు 5 గురు ఎన్నికయ్యారు.

అడవికొలను

కాజేపల్లిగూడెం తాలూకా అడవికొలను గ్రామ పంచాయితీకి 8 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

ఉలిందకొండ

కర్నూలు తాలూకా ఉలిందకొండ గ్రామ పంచాయితీ యెన్నికలు జూన్ 1 వ తేదీన జరిగినవి. తరతరాలనుండి గ్రామంలో పెత్తనం చలాయిస్తున్న రెడ్డి, రాఘవరెడ్డి కుటుంబం గ్రూపు ఓడిపోయారు. 7 గురు ఎన్నకోబడ్డారు ఇందులో యిద్దరు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

రాయదుర్గం

మే 30 న జరిగిన రాయదుర్గం (అనంతపురం జిల్లా) పంచాయితీ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు మంగుడు ఎన్నకోబడ్డారు అందులో శ్రీ పూలూరు చంద్రశాంతమ్మగారు ఒకరు

మెట్ట ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లై

ప్రభుత్వానికి నెల్లూరు జిల్లా రైతుసంఘం విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 4

అధికాహారోత్పత్తికి అత్యవసరమైన విద్యుచ్ఛక్తిని ఇతోధికంగా సప్లయిచేయాలనీ, ముఖ్యంగా మెట్ట ప్రాంతాలకు ప్రాధాన్యం యివ్వాలని నెల్లూరుజిల్లా రైతుసంఘం ప్రభుత్వాన్ని కోరింది.

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గ సమావేశం మే 31 న ఉపాధ్యక్షులు శ్రీ గొట్టిపాటి నరసపనాయుడుగారి అధ్యక్షతను జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ క్రింది తీర్మానాలను చేశారు

"అధికాహారోత్పత్తికి అవసరమైన విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంలో చాలా జాప్యం జరుగుచున్నది వేసిన ఎకరాలు సరిగా అకులు జరుగుటలేదు రైతుల కోర్కెను పెడచెవిని పెడుతున్నారు కనుక ప్రభుత్వం యీ విషయంలో తగుశ్రద్ధ వహించి ఈ క్రింది స్కీములు త్వరగా అమలు జరుగునట్లున్నూ, కొత్తస్కీములు వేసి ఇంకా అవసరమైన గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అగునట్లున్నూ చూడవలెను

జిల్లాలో విద్యుచ్ఛక్తి యివ్వటంలో మొదటి ప్రాధాన్యత (1) మెట్ట ప్రాంతము (2) మెట్ట ప్రాంతము బావులక్రింద సాగుకియివ్వవలెను

1 కావలి, ఉదయగిరి లైనుకరోరోగు వేస్తూ, రోడ్డుకు ఇరువైపులా వున్న మెట్టభూములకు సరఫరా చేయవలెను

2 నెల్లూరు ధర్మల్ స్టేషన్‌నుండి నెల్లూరు బొంబాయిరోడ్డు 62 వ మైలు వరకు లైను పొడిగించి, ఆ లైనులో సంగం 62 వ మైలువరకువున్న మెట్ట భూములకు విద్యుచ్ఛక్తి యివ్వవలెను ఈ లైను నుండి సంగం వద్దనుండి ఒక బ్రాంచి లైనును, ఆత్మకూరునుండి ఒక బ్రాంచి లైనును తీయాలి కావలి, ఉదయగిరి లైనులో మొదటి బ్రాంచి లైనును కలిగిరివద్దన్నూ, రెండవ బ్రాంచి లైనును వింజమూరువద్దన్నూ కలుపుతూ ఆ ప్రాంతపు మెట్ట భూములకు సరఫరా చేయవలెను

3 గూడూరునుండి పాదలకూరు, రాపూరు ప్రాంతముల మెట్టభూములు నాదుయూపేట, కుర్మూరుపేటలకు బదులు యేర్పరచి ఆ ప్రాంతపు మెట్ట భూములకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలెను

4 కొంగరాయకొండ వద్దనుండి కందుకూరువరకు వెళ్ళే లైనునుండి రెండు బ్రాంచిలైనులు వేసి ఒకటి పామూరు వరకు, రెండవది కనిగిరివరకు వేస్తూ ఆ ప్రాంతపు మెట్టభూములకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయవలెను.

5 ఒంగోలు - పొదిలి లైనును పొదిలివద్ద రెండు బ్రాంచీలుగా చీల్చి ఒకటి కురిచేడువరకు, రెండవది కనిగిరి మీదుగా పామూరు లైనును కలుపుతూ దుత్తలూరువద్ద కావలి - ఉదయగిరి లైనులో కలిపి, అక్కడనుండి నందవరమువద్ద బొంబాయిరోడ్డు వెంటవచ్చే లైనులో కలపాలి"

"కాయిపేట, యినమడుగు, ఆమంచిరువల్లి గ్రామాలలో ఘోరమైన అగ్ని ప్రమాదాలు జరిగి, లక్షలాది నష్టం జరిగింది కనుక ప్రభుత్వం వంటనే అగ్నిబాధితులకు మామూలు సహాయము అందజేస్తూ, అస్తిపట్టాన్ని అంచనావేసి వీలయినంత అధిక సహాయాన్ని మంజూరుచేయాలి"

కలవారికి మూటలు: లేనివారికి పన్నులు

శ్రీ నండూరు ప్రసాదరావు విమర్శ

రుద్రవరం, జూన్ 1

కర్నూలుజిల్లా అల్లగడ్డ తాలూకా రుద్రవరంలో మే 30 తేదీ రాత్రి 8 గంటలకు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది 1500 మంది ప్రజలు హాజరైనారు శ్రీ పెట్టి బసవింహులుగారు సభకు అధ్యక్షత వహించారు

అఖిల భారత రైతుసంఘం ఉపాధ్యక్షులు శ్రీ నండూరు ప్రసాదరావుగారు ప్రసంగిస్తూ కాంగ్రెసుప్రభుత్వం కోట్ల రూపాయలను తాతాలాంటి కోటీశ్వరులకు వడ్డీలేని అప్పులుగా బంజారు చేస్తూ, పైజాం నవాబులాంటి వారికి లక్షల రూపాయల భరణమిస్తూ, జమీందార్లకు కోట్లకొద్దీ నష్టపరిహారాన్ని తుట్టెపుడూ డబ్బులేదనే సాకుతో రైతాంగంపై పన్నులు విధించడాన్ని తీవ్రంగా విమర్శించారు ఆంధ్ర ప్రభుత్వం భూసంస్కరణలను ఏవిధంగా నీళ్ళు గాచ్చుతున్నదీ వివరించి, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఏర్పడిన కేరళ ప్రభుత్వం సాధించిన మంత్రులజీతాల తగ్గింపు, చిన్న ఉద్యోగుల జీతభత్యాల పెంపుదల, బంజరుభూముల పంపకం, పోలీసులను ప్రజాసేవకులుగా గాకుండా ప్రజాసేవకులుగా పరివర్తన చెందించడం మున్నగు ప్రజాహిత కార్యక్రమాలను వివరించారు

శ్రీ గుర్రంవెంకటరెడ్డిగారు కౌంటింగు బ్లాక్కులో జరిగే దుర్మార్గాలను వివరించారు.

వ్యవసాయకార్మికుల ఋణభారం

ఎర్రగొండపాలెం, జూన్ 1

మార్కాపురం తాలూకా ఎర్రగొండపాలెంలో కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది ఈ సభకు శ్రీ పూల సుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు

ఈ సభలో శ్రీ నండూరు ప్రసాదరావుగారు ఉపన్యసించారు

ఆయన యిలా అన్నారు

రైతు కూలీలపైన మన దేశంలో బుణభారం గుదిబండగా తయారైంది. ప్రభుత్వపు లెక్కల ప్రకారము రైతు కూలీలకున్న బుణభారం రు 900 కోట్లకు పైగా వుంది దీనికి ఏటా వడ్డీ దాదాపు రు 100 కోట్లు అవుతూ వుంది ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ బుణభారం రు 210 కోట్ల దాకా వుంది దీనికి సాలీనా వడ్డీ రు 8 కోట్లు అవుతూవుంది. బుణ విమోచన శాసనాన్ని ప్రవేశపెడుతామని 12 ఏండ్లనుండి ప్రభుత్వం చెబుతూవుండేగాని, ఇంతవరకు చేసిన పాపాన పోలేదు

ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాలలో మిగులు ప్రాంతమే అయినా యిక్కడ కరువుకాటకాలు వీలవస్తే పలుకుతూ వున్నాయి రైతుకు పరపతి సౌకర్యాలు లేవు వ్యవసాయానికి సరియైన కూలిగాని, పని గ్యారంటీగానిలేదు. అవసరవస్తువుల ధరలు పెరిగిపోవడం, తాను అమ్ముకొను సరుకుయాన తగ్గించలకు ధరలు పడిపోవడం, పన్నుభారం పెరగడం జరిగి, నేటి రైతు కూలీ ప్రజానీకం మిక్కిలి యక్కయాతనలకు గురౌతున్నారు ప్రభుత్వం 12 సంవత్సరముల నుండి ఆర్థిక జాబాభాగల ఈ రైతు కూలీలకు సంబంధించిన ఏఒక్క ప్రధాన సమస్యనుగాని పరిష్కరించిన పాపాన పోలేదు సరికదా పైసమస్యలన్నింటిని పరిష్కరించ బూనుకొన్న కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వంపై కత్తికట్టి రకరకాల మాయోపాయాలు, కుట్రల ద్వారా ఆ ప్రభుత్వాన్ని పడగొట్టుటకు కాంగ్రెసు పెద్దలు పథకాలు తయారుచేస్తున్నారు. ఈనాడు కేరళ ప్రభుత్వాన్ని రక్షించుకోవడం ప్రజలందరి కర్తవ్యం

ఆళ్ళగడ్డలో

ఆళ్ళగడ్డ, జూన్ 1

ఆళ్ళగడ్డలో మే 30 ఉదయం జరిగిన కమ్యూనిస్టుపార్టీ బహిరంగసభకు 2000 మంది ప్రజలు హాజరైనారు శ్రీ టి బాలసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు శ్రీ గుర్రం వెంకటరెడ్డిగారు ఆళ్ళగడ్డ తాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళాలిచ్చిన దాతలకు కృతజ్ఞత తెలిపారు అఖిలభారత రైతుసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ నండూరు ప్రసాదరావు ఈ సభలో గూడా ప్రసంగించారు

సభానంతరం కిడపజిల్లా హుశేన్ బాబు దళంవారిచే వివిధ పీడితవర్గాల జీవితాన్ని కండ్లకు కట్టినట్లుగా చిత్రించే నాటికలు, వైద్యానికి ప్రదర్శనలు జరిగాయి.

అగ్ని ప్రమాదాలు

నిజామాబాదుకు 10 మైళ్ళదూరంలో నున్న నలిపేట గ్రామంలో మే నెల 30 తేదీ తెల్లవారుజామున 4 గంటలకు ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదం ఏర్పడి 20 గుడిసెలు పరశురామప్రతీతి అయినవి ప్రక్కనున్న రైస్‌మిల్లుకు కూడ అంటుకున్నది

ఆలస్యంగానైనా అగ్నిమాపకదళం వారు అగ్నిని చల్లార్చి చుట్టుపక్కల నున్న యిండ్లకు ప్రమాదం రాకుండ చేశారు

బంటుమిల్లిలో

కృష్ణాజిల్లా బంటుమిల్లికి మూడు మైళ్ళ దూరంలోనున్న ఆముదాలపల్లి గ్రామంలో మే 31 న మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. పుట్టెడు ధాన్యం, మూడు ఇండ్లు, షామారు రు 200 అ కర్సీ లగుల బండి పోయాయి మొత్తం మీద 2 వేల రూపాయల నష్టం జరిగింది

పీరపల్లిలో

గన్నవరం తాలూకా పీరపల్లి గ్రామంలో మే 29 న రెండు గడ్డివాములు తగులబడిపోయినవి.

లేఖలు

"ఆంధ్రప్రభ" సిబ్బందికి ప్రెస్‌కార్మికులంతా సహకరించాలి

ఆర్యా,

గత నెల 28 వ తేదీ నుండి మద్రాసులోని శ్రీ రామనాథగోయెంకా తన ఆధిపత్యంలో యున్నటువంటి పత్రికలను లాభాలు రావడంలేదనే సాకుతో మూసివేయడం జరిగింది తత్ఫలితంగా సుమారు 750 మంది (వర్కింగ్ జర్నలిస్టులు, ప్రెస్ కంపోజిటర్లు, ఇతర శాఖలకు చెందినవారు) బయటకు వచ్చేశారు. ఇప్పటివరకు మద్రాస్‌లోనున్న 'ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్' వద్ద సామూహికంగా ప్రదర్శనాలను శాంతియుతంగా జరుపుచున్నారు

వేతన నిర్ణయ సంఘ నిర్ణయాలను అమలు జరపరాదనే ఉద్దేశంతో శ్రీ గోయెంకా 'బి నా మీ' కంపెనీలను సృష్టించడం జరిగింది పత్రికలను వివిధ ప్రాంతాలనుంచి ప్రచురించి కట్టలయితే శనివారాలకు రావలసిన చట్టబద్ధమైన సౌకర్యాలను కాలరాయడానికి శ్రీ గోయెంకా పన్నిన పన్నుగడతప్పి ఇక్కట్లపాలైనాడు

ప్రశాంతంగా జరుగుచున్న సమ్మెను విచ్ఛిన్నం గావించాలని శ్రీ గోయెంకా అనేక రకాలుగా ప్రయత్నాలు సాగిస్తున్నాడు. దీనిని ప్రెస్ కార్మికులు ఖండించాలి విజయవాడలో క్రొత్తగా నిర్మించిన "ఆంధ్రప్రభ" కార్యాలయంలోకి కొంతమంది సోదరులు ప్రవేశిస్తున్నట్లు తెలుస్తోంది సమగ్రపరిష్కారం కాకుండా ప్రవేశించడం చాలా విచారకరం దీనిని ప్రెస్ కార్మిక సోదరులంతా ఖండించాలి.

తోటి సోదర కార్మికులకు ప్రతి ప్రెస్ కార్మికుడు సానుభూతి - సహకారాలను ప్రదర్శిస్తూ వారి న్యాయమైన కోర్కెలు సకాలంలోపలకు వారి అండకే వుంటామని ప్రతి ప్రెస్ కార్మికుడు ఎలుగెత్తి చాటాలి! ఈ సమస్యపై మన "ఆంధ్రరాష్ట్ర ప్రెస్ వర్కర్స్ యూనియన్" నాయకులు తీవ్రంగా పనిచేస్తున్నారు

'ఆంధ్రప్రభ సిబ్బందికి మన యొక్

మితవాద పక్షానికి రంగా నాయకత్వం

సోషలిజానికి ప్రాతికూల్యం

మద్రాసు, జూన్ 5

'స్వతంత్ర' పార్టీ నేతలో ఏర్పడిన మితవాదపక్షానికి శ్రీ ఎన్ జి రంగా నాయకుడుగా ఉండాలనీ, అహమ్మదాబాద్‌లో ఆగస్టు 1, 2 తేదీల్లో సభ్యుల్ని పిలిచి తుదిప్రణాళిక రూపొందించాలనీ నిర్ణయించారు.

ఈ సమావేశానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ, ఖాసా సుబ్బారావు, ఎన్ జి రంగా, ఎమ్ ఆర్ మసానీ, బి రామకృష్ణారెడ్డి, టి కె దొరైస్వామి, ఎన్ బి నాయుడు, ఎస్ నారాయణస్వామి, ఎన్ ఎ వెంకటరావు, బి రాజగోపాలాచారి, పి కె సారంగపాణి మొదలియార్, హెచ్ కానంగో, కె మస్తిస్వామి గౌండర్, రామచంద్ర, జె అమిన్ భాదూబాయి ఎమ్ అమిన్, చెయిటక్ భాయి పటేల్, కృష్ణమేనరాయలు, బి పి మీనాక్, ఆర్ ఎన్ శేషాద్రి బి బి హనుమంతరావు, జి ఎస్ సుబ్బారత్నం, ఎమ్ ఎ శ్రీనివాసన్, కృష్ణరాజ్, పి రాజగోపాలనాయుడు, కేశవలాల్ త్రివేదీ, కె బి జినరాజ్ హెగ్డే, ఎస్ రత్నస్వామి గౌరవ హాజరయ్యారు సమావేశం పుడ్ లాండ్స్ హోటల్‌లో శ్రీ పి రాజగోపాలాచారి అధ్యక్షతన జరిగింది.

సమావేశానంతరం యీ మితవాద పక్షంవారు ఒకవేదికను ప్రకటించారు.

సోషలిస్టు న్యాయం చేకూర్చడానికి సోషలిస్టు విధానమే అవసరం లేదనీ ఇతర మార్గాలద్వారా కూడా సాధించవచ్చునీ ఇందులోవారు తెలియజేశారు గాంధీజీ ప్రబోధించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతం కలియదని సోషలిస్టు విధానంలోని అస్తుల స్వాధీనం, బలవంతం, హింస పనికిరావన్నారు.

ధనం కల్గిన వారందరూ అస్తి తాము ధర్మకర్తలమనే భావం వ్యాపించేలా చదువు, సంధ్యలుండాలనీ తెలియజేశారు

భారీ పరిశ్రమల వరకు మాత్రమే ప్రభుత్వ యాజమాన్యం పరిమితం కావాలనీ, చైనా లేటు పరిశ్రమలకు తగు రక్షణ యివ్వాలనీ కోరారు పరిశ్రమల్లో పోటీకి స్థానం ఉండాలని కోరారు

పెట్టుబడి సరుకుకూడటానికి నిరోధకంగా పన్నులవిధానం ఉండరాదనీ, హెచ్చుపన్నులు విధించితే పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారని తెలియజేశారు

అస్తిహక్కులకు ఒకవేళ అస్తి స్వాధీన పరచుకుంటే పరిహారానికి తగు నిబంధనలు రాజ్యాంగ చట్టంలో మొదట ఉంచేలని వీటిని ఇప్పుడు తిరిగి చేర్చాలనీ కోరారు.

సమ్మెకు ఆర్.టి.డి. కార్మికుల సంసిద్ధత

బ్యాలట్ ఫలితాలు

హైదరాబాద్, జూన్ 6

రోడ్డు రవాణా (ఆర్ టి డి) కార్మికులలో ఇటీవల జరిగిన సమ్మె బ్యాలట్‌లో నూటికి 96 7 మంది సమ్మెకు అనుకూలంగా ఓటు చేశారు

రోడ్డురవాణా సంస్థలో సూపర్ వైజర్లుకాకుండా, మిగిలిన 4200 మంది కార్మికులలో 3476 మంది సమ్మె బ్యాలట్‌లో పాల్గొన్నారు అందులో 3,361 మంది ఒకరోజు సమ్మెకు అనుకూలంగాను, 115 మంది వ్యతిరేకంగాను ఓటుచేశారు బ్యాలట్‌లో పాల్గొన్న కార్మికుల శాతం 83 8

సమ్మె బ్యాలట్ కమిటీవారు ఈ రోజు సమ్మె బ్యాలట్ ఫలితాలను ప్రకటించారు ఈ కమిటీ సమావేశం నిన్న జరిగింది.

పదిహేను కోర్కెలపై ఈ బ్యాలట్ తీసుకోబడింది. కొత్త జీతాల స్కేళ్లను రద్దుచేయాలని, మూలవేతనంలో కనీస భత్యాన్ని కలపాలని, జాలర తరగతి ఉద్యోగుల జీతాల స్కేళ్లు సీబ్బంది జీతాలు పెంచాలని వీరు కోరుతున్నారు

యూనియన్ సభ్యుల వార్షిక సర్వసభ్య సమావేశం ముందు బ్యాలట్ ఫలితాలు పుంచబడతాయి సమావేశం జూన్ 21, 22 తేదీలలో సికింద్రాబాద్‌లో జరుగుతుంది.

సంప్రతింపులద్వారా సమస్యలను పరిష్కారం చేసుకోవాలనే వాంఛను యూనియన్ వెలిబుచ్చింది అందుకు ప్రభుత్వమూ, కార్పొరేషనూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేసింది (యు పి)

అంతర్జాతీయ యువజనోత్సవాలు

న్యూఢిల్లీ, జూన్ 6

11 జాతీయ యువజన, విద్యార్థి సంస్థల నిన్న ఢిల్లీలో సమావేశమై

కొలంబోలో 6 వేల రేవు పనివారల సమ్మె

కొలంబో, జూన్ 6

రేవు పనివారలు 6 వేల మంది సమ్మె చేయడం మూలంగా, కొలంబో రేవులో పని ఇంచుమించుగా స్తంభించిపోయింది లంక సమసమాజ్ పార్టీకి చెందిన యూనైటెడ్ పోర్టు వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యాన ఈ సమ్మె జరుగుతున్నది

జీతాల పెంపుదల సహజ్యవైన ఈ సమ్మె ప్రారంభమైంది

యూనియన్ ప్రతినిధులు కలసి కొలంబో లంక ప్రధాని బండారు నాయకే అంగీకరించారు

ఆధునిక భారతీయ భాషల అభివృద్ధి

న్యూఢిల్లీ, జూన్ 6

ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికి ఆర్థిక సహాయంగురించి తగు ప్రతిపాదనలు శాస్త్రి ప్రభుత్వాలు నీలైనంత త్వరలో అందజేయాలని కేంద్ర శాస్త్రీయ పరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరింది

హిందీ, సంస్కృత భాషలకు మినహాయించి, తక్కిన ఆధునిక భారతీయ భాషల అభివృద్ధికిగాను 7 లక్షల రూపాయల ఖర్చు పెట్టడానికి 1959 60 బడ్జెట్‌లో కేంద్రప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తెలియజేసింది

సంబూద్రిపాద్

(1 వ పేజీ తరువాయి)

తీవ్రతీస్తున్నారు

ఆ తరువాత మరో ప్రశ్నకు జవాబుగా, కేరళలో సామ్యవాద విజయవలన ఏర్పడిన పరిస్థితి ఏర్పడదని తానుభావించుచున్నట్లుగా సంబూద్రిపాద్ తెలియజేశారు

ప్రతిపక్షాల అభిప్రాయాలను పరిశీలించడానికి వారికి యివ్వవలసినంత అవకాశాన్ని తాము యిచ్చామనీ విద్యాబిల్లు చర్చసందర్భంలో ప్రతి క్షణం ఇందుకు ప్రయత్నించామనీకూడా సంబూద్రిపాద్ అన్నారు

విద్యాబిల్లు చట్టమైన తరువాత, దాదాపు 15 రోజుల క్రితంకూడా పైరేటు స్కూళ్ళు మేనేజిమెంట్లకు తాను స్వయంగా ఉత్తరాలువ్రాసి, పత్రికా ప్రకటనలు చేసి సంభాషణలకు పిలిచామనీ సంబూద్రిపాద్ అన్నారు విద్యాచట్టంలోని నిబంధనలను యేవిధంగా అమలు జరుపవలసిందీ చర్చ జరుపవచ్చునని సూచించినట్లు తెలియజేశారు ఈ పాడుకూడా ముఖ్య విషయాలు మినహా మిగతా విషయాలలో సర్దుబాట్లకు తాము సంసిద్ధంగానే ఉన్నామని అన్నారు

ఇతరరాష్ట్రాలలో జరగనిది కేరళలో జరగాలని అంటే తాము సమర్థించేదలేని సంబూద్రిపాద్ అన్నారు ఆ వైఖరి ప్రజాస్వామికి మూలాలకు విరుద్ధమన్నారు 1962 జనరల్ ఎన్నికలవరకు ప్రతిపక్షాలు వేచిఉండాలనీ, నిలేపక్షంలో ఇది ప్రజాస్వామికం కాదేనని అన్నారు

పాఠ్యపుస్తకాలద్వారా విద్యార్థులకు ఏవో సిద్ధాంతాలు నూరిపోస్తున్నారనే ఆరోపణను శ్రీ సంబూద్రిపాద్ ఖండించారు ప్రణాళిక సంఘం ప్రచురణలను పాఠ్యపుస్తకాలుగా పెట్టినది తామేనని సగర్వంగా చెప్పుకోగలుగుతున్నారు.

అంతర్జాతీయ బాల బాలికల దినోత్సవం సందర్భంలో పాంబైలో బాల బాలికలకు ప్రత్యేకంగా ఒక పార్కును తెరచారు

ప్రభుత్వ కంపెనీల జమా ఖర్చుల్లో అవకతవకలు

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 5

ప్రభుత్వ రంగంలో ఉన్న హిందూస్తాన్ ఉక్కు కంపెనీ, జాతీయ బొగ్గు పరిశ్రమాభివృద్ధి సంస్థల జమా ఖర్చులు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని కేంద్రప్రభుత్వం తీవ్రంగా విమర్శించింది

ఈ రెండు కంపెనీల జమా ఖర్చులను ఆడిటర్లు తనిఖీచేసి అనేక లోపాలను తెలియజేశారు హిందూస్తాన్ ఉక్కు కంపెనీ జమా ఖర్చులు ఆ కంపెనీ నిజ పరిస్థితులను ప్రతిబింబించడంలేదనీ, అవి ఎంత మాత్రం సత్యంగా లేవనీ తెలియజేశారు ఈ కంపెనీ, విదేశాలలో భారతరాయబారవర్గ కార్యాలయాల ద్వారా కొంటున్న యంత్ర పరికరాల కొనుగోలు విషయంలో జరిగిన జమా ఖర్చును ఉంచడంలేదని తెలియజేశారు

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక సంస్థలకు ఇతోధికంగా డబ్బు కేటాయింపులు హెచ్చించుతున్న సందర్భంలో, యీ సంస్థల నిధులను సక్రమంగా నిర్వహించాలనీ, వీటిని లాభసాటిగా నడిపించలేకపోతే, ప్రజల సొమ్మును దుర్వ్యయం చేసి అనవసర సందర్భాన్ని తీసుకొని వచ్చినట్లు అవుతుందనీ తెలిపారు

అందుచేత రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ ప్రాంతాలలోగల ప్రభుత్వ కంపెనీలపై ఒక కన్ను వేసి ఉంచవలసిందిగా కేంద్రప్రభుత్వ కంపెనీ పట్టాలశాఖ రాష్ట్రప్రభుత్వాలకు తెలియజేసింది ఈ కంపెనీల మేనేజిమెంటులను, సరుగులక్ష్యపృత్తిఅనుభవం కలిగినవారి చేతుల్లో ఉంచుటమే గాక చక్కని సంప్రదాయాలను నెలకొల్పవలసిన అవసరం ఎంతో ఉందన్నారు

ప్రభుత్వ యాజమాన్యానగల సంస్థల విషయంలో తు చ తప్పకుండా నిబంధనలను అనుసరించవలసినదనీ, వీటికి ప్రత్యేక సౌకర్యాలు ఏర్పరిచ్చినట్లయితే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసింది ఈ సంస్థలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నట్లు పార్లమెంటులో వస్తున్న నిరసన విమర్శలు దృష్టాంతాలుగా పేర్కొంటూ ఈ విషయాలను

పాక్ భారత సరిహద్దులు

ప్రభుత్వానికి శ్రీ యన్. సి. ఛటర్జీ విజ్ఞప్తి

కరీంగంజ్, (అస్సాం) జూన్ 6

పశ్చిమ బారి ప్రాంతాన్ని పాకిస్తాన్‌కు ఇచ్చివేసే సమస్యనూ, భారతదేశ తూర్పు సరిహద్దు ప్రాంతాలలో, బెంగాల్, అస్సాం సరిహద్దుల రక్షణ సమస్యనూ పునరాలోచించవలసిందిగా శ్రీ యన్ సి ఛటర్జీ భారత ప్రధాని నెహ్రూను, భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

భారత - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సమస్యలపై జరిపిన 'పీపుల్స్ కన్వెన్షన్'కు శ్రీ ఛటర్జీ అధ్యక్షత వహించారు

ప్రధాని నెహ్రూ ఈ ప్రాంతానికి వచ్చి ఇక్కడగల తీవ్రపరిస్థితిని చూడవలసిందిగా కోరారు తుకేర్ గ్రామాన్ను పాకిస్తాన్ స్వాధీనపరచుకుని నెహ్రూ - నూన్ ఒడంబడికను భగ్నం చేసిందన్నారు

పశ్చిమ బెంగాల్‌లో ముర్షిదాబాద్ ప్రాంతంలో, చార్లాండ్సును అన్యాయంగా పాకిస్తాన్ ఆక్రమించుకోవడంతో పదివేలమంది ప్రజల జీవితాలకు దెబ్బతగిలింది పశ్చిమ బెంగాల్ శాసనసభలో ముర్షిదాబాద్ ప్రతినిధి నిరసన తెలియజేసినా ఇంతవరకూ ఏమీ చర్య తీసుకోలేదన్నారు అస్సాం సరిహద్దులో పాకిస్తాన్ దురాక్రమణను బహిరంగంగా సాగిస్తోందన్నారు

శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి (యం పి) ఈ విధంగా మాట్లాడారు

సరిహద్దు ప్రాంతాల్లో, పాకిస్తాన్ అనుకూల శక్తులు, పంచమాంగ దళం చురుకుగా పనిచేస్తున్నాయి. సరిహద్దు రాండు వైపులా వారి రాకపోకలకు అడ్డులేదు

తాను భారతదేశంపై సాగిస్తున్న

నాలుగు లక్షల ఇటలీ జవుళి కార్మికుల సమ్మె

రోమ్, జూన్ 5

ఇటలీలో నాలుగులక్షలమంది బట్టల పరిశ్రమ కార్మికులు ఈనెల 48 గంటల సమ్మెను ప్రారంభించారు

ఒకేపనికి స్త్రీ, పురుష కార్మికులకు సమాన వేతనాలివ్వాలని కార్మిక సంఘాలు చాలకాలంగా ఆందోళన జరుగుతున్నాయి ఈవిషయమై యజమానులతో జరిగిన సంప్రతింపులు భగ్నం కావడంతో కార్మికులు ఈ సమ్మెకు పూనుకున్నారు

దేశంలో కార్మిక అశాంతి నానాటికి పెరిగిపోతున్నదనీ, సమ్మె పోరాటాలు తిరిగి ప్రారంభం కానున్నాయనీ కమ్యూనిస్టుపార్టీ పత్రికలు హెచ్చరించాయి బట్టల పరిశ్రమ కార్మికుల సమ్మె ఈ పోరాటంలో తొలి చర్య మాత్రమే అనికూడా ఈ పత్రికలు తెలిపాయి

ఇటలీలోని బ్యాంకు ఉద్యోగులు తమ వేతనాలను నూరింట రెండుబంతుల చొప్పున పెంచవలసిందిగా డిమాండు చేస్తున్నారు ఈ సందర్భంలోనే ఈ నెల తొమ్మిదవ తేదీనుండి నిరవధికంగా సమ్మె ప్రారంభించవలసిందిగా బ్యాంకు పనివారి సంఘం పిలుపిచ్చింది

సింగపూర్‌లోని బ్రిటిష్ సైనిక స్థావరాలు

నూతన ప్రధాని వైఖరి

సింగపూర్, జూన్ 5

బ్రిటిష్ ప్రభుత్వం సింగపూర్‌లోని తన సైనిక, యుద్ధ నౌకా కేంద్రాలను అక్కడనుండి తొలగి చదలుచుకుంటే తగుకు మూడు వాలుగు సంవత్సరాల నోటీసు ఇస్తుందని ఆశిస్తున్నామని సింగపూర్ కొత్త ప్రధాని లీకువ్ యూ పేడొక పత్రికా గోష్ఠిలో అన్నారు

ప్రధానిగా పదవీ స్వీకారంచేసిన కొద్ది సేపటికే లీ ఈ పత్రికా గోష్ఠి జరిపారు

బ్రిటిష్ ప్రభుత్వ విధానం మారినా, లేదా సింగపూర్‌లో సైనిక స్థావరాలిక నిష్ప్రయోజనం అనే అభిప్రాయం ఏర్పడినా, ఈ స్థావరాలు రద్దు కావచ్చునని లీ అన్నారు

లీ కువ్ యూ నాయకత్వాన కొత్త మంత్రివర్గం అధికారంలోకి వచ్చి రావడంతోనే సింగపూర్ నగరపాలనలో నిరర్థకమైన చట్టాలను రద్దుచేసి, దాని అధికారాలు అన్నిటినీ ప్రభుత్వానికి దఖలుపరిచారు నగరపాలనలో ఇంతవరకు నిర్వహిస్తూవచ్చిన పరిపాలనాధికారాలను ప్రస్తుతం జాతీయాభివృద్ధి శాఖామంత్రి, సింగపూర్ మాజీ మేయరూ అయిన ఓంగ్ టెంగ్ చెంగ్ ఇకమీదట నిర్వహిస్తారు పౌరపుష్పట్యాయా, ప్రభుత్వోద్యోగస్థ పునర్నిర్మాణంపట్యాయా, ఈ చర్య తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది

బ్రెజిల్‌లో రైలుప్రమాదం

సోపాలో, జూన్ 6

బ్రెజిల్‌లో సోపాలో అనేవోట నుంచి రర్డ్రీ పేకలో రెండు రైళ్ళు ఢీకొనడంవల్ల చనిపోయినవారి సంఖ్య మొదట అనుకున్న దానికన్నా పెరగుతూంది. ఇప్పుడు సంఖ్య 56 కి చేరింది మరొక పందమంది గాయపడ్డారు గాయపడిన వారిలో కనీసం అరవైమంది పరిస్థితి ప్రమాదకరంగా ఉంది.

సిగ్నల్ ఇవ్వడంలో పొరపాటువల్లనే ఈ ప్రమాదం జరిగింది ఈ విషయం తెలియగానే ఊళ్ళోని పందలాది ప్రజలు పట్టరాని కోపంతో స్టేషన్‌ని ధ్వంసం చేయడానికి బయలుదేరారు స్టేషన్‌నీ, స్టేషన్ సిబ్బందినీ కాపాడేందుకు అదనపు పోలీసు దళాలు వచ్చాయి

దురాక్రమణలను, భారతదేశ ఐకమత్యతనూ పాకిస్తాన్ తీసుకుంటోంది ఆ బలహీనతను పంచమాంగ దళం, భారతదేశ హద్దుల్లో బాగా ఉపయోగించు తుందన్నారు

సరిహద్దుల్లో చాలినంత సాయుధ దళాలను ఏర్పాటు చేసినంతమాత్రాన చాలదనీ, సరిహద్దుప్రాంత ప్రజలు సాయుధులుగా చెయ్యాలని ఛటర్జీ అన్నారు.

కృష్ణ కాలవల నీటిమట్టం

విజయవాడ, జూన్ 7

నేటి సాయంత్రం 4 గంటలకు కృష్ణ కాలవల నీటిమట్టం ఆనకట్ట వద్ద 56 అడుగులున్నది

హుజూర్‌నగర్ తాలూకాకు మునగాల పరగణా

జూలై 1 నుంచి బదిలీ

హైదరాబాద్, జూన్ 7

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాకు చెందిన మునగాల పరగణాను జూలై 1 వ తేదీనుండి సరిహద్దు తాలూకా అయిన హుజూర్‌నగర్‌లో కలిపివేస్తారు

జెనీవా చర్చలపై కృశ్చేవ్ ఆశాభావం

మాస్కో, జూన్ 6

రాబోయే జెనీవా సమావేశాలు అంతర్జాతీయ పరిస్థితి సడలుకు మెరుగ్గా ఉన్నదని సోవియట్ ప్రధాని నికితా కృశ్చేవ్ హంగరీ పార్లమెంటు యమ్ టి ఐ విలేఖరితో అన్నారని 'టాస్' నేడు తెలిపింది

"ముందుముందు ఈ పరిస్థితి ఇంకా బాగుపడగలదని ఆశిస్తున్నాను" అని కూడా కృశ్చేవ్ అన్నారు ఈ ఇంటర్వ్యూలో కృశ్చేవ్ ఇంకా ఈ దిగువ అభిప్రాయాలను వెలిబుచ్చారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది

అంతర్జాతీయ పరిస్థితులు మునుపటికన్నా బాగయాయనడానికి ప్రస్తుతం జెనీవాలో జరుగుతూన్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశం ఒక నిదర్శనం

అయితే, పశ్చిమదేశాలవారు నిరాశనో కూడుకున్న ఈ వాతావరణం చేస్తూన్నమాటా నిజమే విదేశాంగ మంత్రుల సమావేశంలో ప్రతిష్టంభన వస్తుందని వారిలో కొందరంటున్నారు మరికొందరేది అసలు సంక్షోభంలోనే చిక్కుకు పోతుందని కూడా అంటున్నారు

అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గడం ఎంతమాత్రమూ ఇష్టంలేనివే ఇలాంటిమాటలనుఉపయోగిస్తున్నారు అగ్రరాజ్య విదేశాంగ మంత్రులకు ఒప్పందం కుదిరిపోతుందేమో అని భయపడుతూన్నవారు కొంత మంది ఉన్నట్లుగా తోస్తుంది అలాంటిఒప్పందం కుదరకుండా వారు అన్ని విధాలా అడ్డుతగలడమే కన్పిస్తుంది

అనేక విషయాలపై విదేశాంగ మంత్రుల సమావేశంలో ఒడంబడికలు కుదరాలనే మేమాశిస్తున్నాము

జర్మనీతో శాంతిసంధి లాంటి ప్రధానమైన సమస్యపై ముఖ్యంగా ఒప్పందం కుదరాలి ప్రస్తుత ప్రచ్ఛన్న యుద్ధం అంతం కావడానికి ఆ ఒడంబడికే ఒక ముఖ్యమైన ముందంజ కాగలదు

ముఖ్యమైన సమస్యలపై సత్యమైన చర్చలు జరగాలన్నదే సోవియట్ అభిలాషకాబట్టి సోవియట్ ప్రభుత్వం విదేశాంగ మంత్రుల సమావేశానికి సమ్మతించింది జర్మనీలో శాంతి సంధీ, పశ్చిమ బెర్లిన్‌లోని అక్రమణ ప్రభుత్వం రద్దూ, కొనసాగిస్తున్నది కాబట్టే సోవియట్ ఈ సమావేశానికి అంగీకరించింది

పశ్చిమ బెర్లిన్‌లో ప్రస్తుత పశ్చిమ రాజ్యాల ఆక్రమణ ప్రభుత్వాన్ని సుస్థిరం చేయగల ఒప్పందానికి సోవియట్ ఎన్నటికీ అంగీకరించదు ఈపై ఎవరెంత ఒత్తిడి తెచ్చినాసరే సోవియట్ ప్రభుత్వం అందుకెన్నటికీ సమ్మతించబోదు అని కృశ్చేవ్ ఈ గోష్ఠిలో అన్నారు

హైద్రాబాద్‌లో కేరళ వారోత్సవాలు

హైద్రాబాద్, జూన్ 7

హైద్రాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో కేరళ వారోత్సవాల సందర్భంలో వివిధ ప్రాంతాల్లో ఉపన్యాసాలు జరపడానికి నగర కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది

కేరళ తేదీన సికింద్రాబాద్‌లో మొదటి సభ జరుగుతుంది ఆ తరువాత చంచల్‌గూడా, చిక్కడపల్లి, మెహదీపట్నం, సికింద్రాబాద్‌లోని మరికొన్ని ప్రాంతాలలోను సభలు జరగుతాయి

కేరళలో తల యెత్తుతున్న కుట్రలు, మతశక్తుల విజృంభణను ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలని, నగర కమ్యూనిస్టు కమిటీ ఒక విజ్ఞప్తి చేసింది

నూనె మిల్లుల కనీస వేతనాల కమిటీ

ఆదోనిలో 16 వ తేదీన సమావేశం

హైద్రాబాద్, జూన్ 7

నూనె మిల్లుల్లో పనివారికి కనీసవేతనాల విషయమై విచారించే కమిటీ ఈనెల 16 వ తేదీన సాయంత్రం మూడు గంటలకు ఆదోని రహదారి బంగళాలో సమావేశమవుతుంది ఆ మరుసటిరోజు ఉదయం సాక్ష్యాల సేకరణకు అదే రహదారి బంగళాలో తిరిగి సమావేశమవుతుంది 16 వ తేదీనే ఫ్యాక్టరీలను కూడా చూస్తారు

ఈ కమిటీ జూన్ 25 వ తేదీన వరంగల్‌లో పిడ్ల్యూడి బంగళాలో సమావేశమవుతుంది ఫ్యాక్టరీలనుకూడ చూస్తారు అదే రోజున సాక్ష్యాలను కూడా తీసుకుంటారు (వి వి)

రేపటి 15 వేల టన్నుల బియ్యం

శ్రీ ఎ పి జైన్ వెల్లడి

విజయవాడ, జూన్ 6

కేరళకు 15 వేల టన్నుల బియ్యం సరఫరాచేయడానికి కేంద్రం నిర్ణయించినట్లు కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ వెల్లడించారు జూలైలో కేరళకు మరింత ఆహారధాన్యాలు సరఫరా చేస్తామని ఆయన అన్నారు

శ్రీ జి రామిరెడ్డి మృతి

హైదరాబాద్, జూన్ 6

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీసభ్యుడు శ్రీ జి రామిరెడ్డిగారు నేటి మధ్యాహ్నం అనంతపురంలోని తన స్వగృహంలో మరణించారు

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

51 (మంటపాలు) అనాటివీధి గుంటూరు స్థాపితం 1930

B A. (Maths), B Sc (Maths sub), P U C (Sept & March)

INTER S S L C MATRIC

ప్రత్యేక శ్రద్ధతో కూడిన శిక్షణ, ప్రతి సంవత్సరము మంచి ఫలితములు 9 సంవత్సరాలు నిర్విఘ్నముగా జరుగు విద్యాసంస్థ కొద్దిగా చదివిన వారుకూడ మెట్రిక్ పరీక్షకు పోవచ్చును ప్యాసగుటకు అన్ని కోర్సులకు మంచి శిక్షణ. ప్రారంభం జూన్ 1 వ తేదీ నుండి

Moderate Fees హాస్టలు వసతి కలదు

For Prospectus apply to వి శ్రీనివాసరావు (ప్రిన్సిపాలు)

Textool Company Limited, Coimbatore

have pleasure in introducing

TEXTOOL *FOUR-STROKE* 5 H P

VERTICAL DIESEL ENGINES

Wanted immediately Sub Distributors

Krishna, West & East Godavary, Visakhapatnam, Srikakulam, Guntur, Nellore, Cuddapah, Chittoor, Kurnool and Ananthapur Districts of Andhra Pradesh

Contact immediately

Sole Distributors for Andhra Pradesh

The Rayyat Commercial Corporation,

141, Rashtrapathi Road, Secunderabad (Du)